Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 161 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 20-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను
ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు
J.BHASKER
Managing Director
PH ; 9398191920
P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767
SHADNAGAR

## త్వరలో ఇద్దరు

# సిఎంల భేటీ

- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- బనకచర్లపై ఆందోళనలు కేంద్రమంత్రికి వివరించిన సిఎం బృందం
- తెలంగాణకు అన్యాయం జరగనివ్వనని పాటిల్ అభయం
- త్వరలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ కేంద్రమంత్రిని కలిసివచ్చిన అనంతరం మీడియాకు వెల్లడించిన మంత్రి ఉత్తమ్
- రాష్ట్ర ప్రయోజనాలపై రాజీ పడబోమని కేంద్రమంత్రికి స్పష్టం



ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీ ఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహారిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఎపి చెబుతోందని, జీడబ్ల్యూడిటి -1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు.సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే%2014 ఎపి పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్లో చర్చించి అనుమతి పొందాలని బనకచర్ల విషయంలో ఎపి వాటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్‌శక్తి మంత్రితో సిఎం పేర్కొన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి

మిగతా 2లో

హైదరాబాద్: గోదావరి బనకచ ర్ల ప్రాజెక్టుకు సంబంధించి త్వరలో ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ హామీనిచ్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. అంతకుముం దు రాష్ట్ర ప్ర యోజనాలకు విరుద్ధంగా ఎపి ప్రభు త్వం ప్రతిపాదిస్తున్న గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలి టీ రిపోర్టును తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీ ఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీ టి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గో దావరి జలవివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడిటి),ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం- 2014 లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహారిస్తోందని కేంద్ర మంత్రికి వారు ఫిర్యాదు చేశా రు.




## మౌనమే ఆయుధం .. అనివార్య స్థితి

# ఎవరి పక్షం తగదు

2లో

- ఇక్కడ మిత్రుడి మిత్రుడే శత్రువే
- దేశ ప్రయోజనాలే ఇప్పుడు కీలకం
- గతంలో గల్ఫ్ యుద్ధం ఒక అనుభవం
- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ముదిరిన వివాదాలు
- జోక్యం చేసుకుంటున్న అమెరికా, రష్యా
- మౌనంగా ఉండటమే భారత్ నయా వ్యూహం


# కలిసి మాట్లాడుకుందాం



2

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం?
- కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- సముద్రంలోకలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- ఎపి సిఎం చంద్రబాబు

# జలదోపిడీని అడ్డుకోలేక రేవంత్ అబద్ధాలు



2లో

- ఏ ప్రాజెక్టు ఏ బేసిన్‌లో ఉందో కూడా రేవంత్‌కు తెలియదు
- కాళేశ్వరానికి కేబినెట్ ఆమోదం లేదనడం దుర్మార్గం మీడియా
- సమావేశంలో బిఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు



2లో

# మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్

## నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా



కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టు నిర్మాణం కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం కట్టారని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కేబినెట్ లో చర్చించకుండా ఏ నిర్ణయం తీసుకోలేదని, ఒక వేళ నిర్ణయం తీసుకున్న కేబినెట్ ఆమోదం తీసుకుంటారని, తాను బీజేపీ ఎంపీగా

మిగిలా 2లో



# విమాన ప్రమాదంలో 211 మృతుల గుర్తింపు

ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 270 మంది చనిపోయారు. వారిలో 211 మంది బాధితులను వారి డిఎన్ఎ మ్యాచింగ్‌తో గుర్తించారు. కాగా భౌతికకాయాలలో 189 వారి సంబంధికులకు అప్పగించారు. వాస్తవానికి 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఏఐ 171 విమానం అహ్మదాబాద్‌లోని మెడికల్ కాంప్లెక్స్‌పై జూన్ 12న కూలింది. విమానంలో ప్రయాణించిన ఒక్కరు తప్ప అంతా చనిపోయారు. అది కూలినప్పుడు నేలపైన ఉన్న 29 మంది కూడా మరణించారు. ప్రస్తుతం గుర్తించిన 189 మంది బాధితులలో 142 భారతీయులవి, 32 బ్రిటిష్ పౌరులవి, ఏడుగురు పోర్చుగీస్, ఒకరు కెనడాకు చెందిన వారివి. నేలపై మరణించిన వారిలో ఏడుగురి భౌతిక కాయాలను కూడా వారి బంధువులకు అప్పగించినట్లు అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ జోషి విలేకరులకు తెలిపారు.

# నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు



2లో

సత్యమేవ జయతే



# త్వరలో ఇద్దరు సిఎంల భేటీ

అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఎపి చేపట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఫిర్యాదు చేశారు.జీడబ్ల్యూడిటి -1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సిఎం వివరించారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించ కుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్రమంత్రిని సిఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఎపి భావిస్తుంటే పోలవరం -బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చేఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సిఎం, మంత్రి ఉత్తమ్‌లు తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ -2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌లు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సిఎం రేవంత్ కేంద్రమంత్రి పాటిల్‌కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్రమంత్రికి సిఎం రేవంత్ స్పష్టం చేశారు. 1500 టిఎంసిలను వాడుకునేలా అనుమతులు ఇవ్వండి%తెలంగాణకు గోదావరి నదిలో 1,000 టిఎంసిలు, కృష్ణానదిలో 500 టిఎంసిలు మొత్తంగా 1,500 టిఎంసిల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసి) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టిఎంసిల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని ఆ తర్వాత ఎపి చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.అన్ని ప్రాజెక్టుల నీటి కేటాయింపులను వెంటనే మంజూరు చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు -రంగారెడ్డి, సమ్మక్క -సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కేంద్రమంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం బనకచర్ల విషయంలో తెలంగాణకు న్యాయం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. లేనిపక్షంలో సుప్రీంకోర్టుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. బనకచర్లకు సంబంధించిన డిపిఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎపి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతుందని, అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణకు అన్యాయం

జరిగిందని, బనకచర్ల పునర్విభజన చట్టానికి పూర్తి విరుద్ధమని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు. కేంద్రమంత్రి కూడా తెలంగాణకు అన్యాయం జరిగిందని చెప్పారని మంత్రి పేర్కొన్నారు. దీంతోపాటు మూసీ పునరుజ్జీవనానికి నిధులివ్వాలని కోరినట్టు మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి మాట్లాడుకుందాం

ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం అమరావతి సచివాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు.కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందామని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు : తెలంగాణ పై భాగంలో ఉందని, కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలని, ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను కానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు.

కాగా బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి దీనిపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మౌనమే ఆయుధం .. అనివార్య స్థితి ఎవరి పక్షం తగదు

మధ్య ప్రాచ్యంలో రగిలిన మారణ హోమంతో ప్రపంచం దద్దరిల్లిపోతోంది. ఇరుగు పొరుగు దేశాల ఘర్షణకు మద్దతు, వ్యతిరేకతలతో ప్రపంచ దేశాలు భిన్న ధ్రువాలుగా అవతరిస్తుంటే.. వర్ధమాన దేశాలు ప్రశాంతతను కోరుకొంటున్నాయి. ఆధిపత్యం కోసం అగ్రరాజ్యాలు పొరుగు దేశాల మధ్య ఆజ్యం పోస్తున్న తరుణంలో.. ప్రశాంత జీవనానికి కట్టుబడిన భారతదేశం ఆలోచన, వ్యూహం, విధి విధానాలపై యావత్ దేశ ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు. తాజాగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం అనివార్యమవుతున్న స్థితిలో.. మనం ఏ పక్షం? ఆ గట్టున ఉంటావా? నాగన్న.. ఈ గట్టున ఉంటావా? అని దేశాధినేత నరేంద్ర మోదీని ప్రశ్నించేవారున్నారు. కానీ, దేశ ప్రయోజనార్థం భారత్ ఏ పక్షం ఉంటుంది? యుద్ధమా? శాంతా? ఇందుకు ఏ నిర్ణయాలు తీసుకుంటుందనేది అర్థంకాని పరిస్థితి నెలకొంది..

గత వారం ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పుడు, ఎవరో ఒకరి పక్షాన నిలబడాలి. ఈ ఘర్షణ ఎటు దారి తీస్తుంది? ఏదోక దేశం పక్షం మద్దతు పలకటం భారత్‌కు అంత సులువైన విషయం కాదు. కానీ, దాదాపు నెలరోజుల కిందట, పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేసినప్పుడు భారత్‌కు ఇజ్రాయెల్ బహిరంగంగానే మద్దతు ఇచ్చింది. అసలు భారత్ దాడిని ఇజ్రాయెల్ ఎందుకు సమర్థించింది. ఎందుకంటే, ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా పాకిస్తాన్ ఇంకా అంగీకరించలేదు. మరోవైపు సరిహద్దు దేశం ఇరాన్‌తో పాకిస్థాన్‌కు అనుబంధం ఉంది. ఈ క్రమంలోనే ఇరాన్‌పై వ్యతిరేకతతో భారత్ చర్యలకు ఇజ్రాయెల్ మద్దతు తెలిపింది. కానీ, పాకిస్థాన్‌కు అమెరికాతో అనుబంధం తీరనిది. ఈ స్థితిలో ఇరాన్‌తోనూ పాకిస్థాన్‌ది వీడలేని బంధం. ఇక భారత్ విషయానికి వస్తే.. అమెరికాతో అనుబంధాన్ని తెంచుకోలేని స్థితికి చేరింది. అమెరికా ఎవరికి సపోర్ట్ చేస్తే.. అదే మాట మాట్లాడాలి. వాస్తవానికి భారత్ ఇరాన్‌ను వ్యతిరేకించాలి. కానీ.. ఇరాన్‌తోనూ భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. అంటే అమెరికాకు వ్యతిరేక దేశం, పాకిస్థాన్ మిత్రదేశం ఇరాన్.. భారత్‌కూ మిత్రదేశమే. ఇరాన్‌కు బద్ధ శత్రువు ఇజ్రాయెల్ కూడా ఇండియాకు మిత్రపక్షమే. ఇలాంటి అనుబంధాల నేపథ్యంలో భారత్ తక్షణమే ఏ నిర్ణయం తీసుకోలేకపోతుందనేది వాస్తవం. అందుకే మధ్యేయ మార్గాన్ని మహాయుధంగా భారత్ భావిస్తోంది.

ఇజ్రాయెల్ విషయంలో భారత్ మరింత ఉదారంగా ఉంది. గత వారం రోజుల్లో జరిగిన ఘటనలు పరిశీలిస్తే ఇజ్రాయెల్ వైపు భారతదేశం ఎక్కువగా మొగ్గు చూపినట్టు అర్థమవుతోంది. ఉదాహరణకు, గాజాలో తక్షణ కాల్పుల విరమణకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 12న ఓటింగ్ నిర్వహించింది. 149 దేశాలు కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి. 12 దేశాలు కాల్పుల విరమణకు వ్యతిరేకంగా ఓటు వేశాయి. 19 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ 19 దేశాలలో భారత్ కూడా ఒకటి. ఈ 19 దేశాలను పరిశీలిస్తే, భారత్ మినహా పనామా, దక్షిణ సూడాన్, టోగో, మలావి వంటి ఇతర దేశాలకు ప్రపంచ రాజకీయాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేదు. కాల్పుల విరమణకు వ్యతిరేకంగా ఓటు వేసిన 12 దేశాల్లో అమెరికా కూడా ఉంది. కానీ ఫిజి, పపువా న్యూ గినియా, టోంగా వంటి మిగిలిన 11 దేశాలు అంతర్జాతీయ వేదికలపై పెద్దగా ప్రభావం చూపలేవు. అయితే, కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేసిన 149 దేశాలలో, దాదాపు అన్ని ముఖ్యమైన దేశాలు ఉన్నాయి. చైనా, జపాన్ నుంచి యూరప్ వరకు మొత్తం ఇందులో ఉన్నాయి. కానీ, భారత్ ఈ ముఖ్యమైన దేశాల్లో లేదు. అయితే, భారత్ సభ్యుడిగా ఉన్న ప్రపంచ సంస్థల్లో ఇజ్రాయెల్ విషయానికి వస్తే, భారత్ భిన్నంగా వ్యవహరిస్తోంది.షాంఘై సహకార సంస్థ (షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్) ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తూ జూన్ 14న ఒక ప్రకటన విడుదల చేసింది. భారత్ కూడా ఎస్‌సీఓలో సభ్యదేశంగా ఉంది. కానీ, ఎస్‌సీఓ ప్రకటనలో భారత్ భాగం కాదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అదే రోజు ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, భారత్‌కు బ్రిక్స్‌లో సభ్యత్వం ఉంది. దాదాపు అన్ని బ్రిక్స్ దేశాలు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండించాయి. కానీ, భారత్ తటస్థంగా ఉంది. యూఎన్‌జీఏలో కూడా, దాదాపు అన్ని బ్రిక్స్ సభ్యదేశాలు గాజాలో తక్షణ కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి. ఆ ఓటింగ్‌కు దూరంగా ఉన్న బ్రిక్స్ సభ్య దేశాలు భారత్, ఇథియోపియా. క్వాడ్‌ను చైనా వ్యతిరేక సమూహంగా చూస్తారు. ఇందులో జపాన్, భారత్, ఆస్ట్రేలియా, అమెరికా ఉన్నాయి. ఇందులో కూడా, జపాన్, ఆస్ట్రేలియా యూఎన్‌జీఏలో కాల్పుల విరమణకు మద్దతుగా ఓటు వేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో, భారత్ వైఖరిపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సంక్షోభ సమయాల్లో మౌనం నుంచి లాభాలే కాదు అనేక అర్థాలు తీసుకోవచ్చు. మోదీ నాయకత్వంలో దౌత్యపరంగా భారత్‌పై విశ్వాసం పెరిగింది. ఈ నిర్ణయం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. భారత్ సంప్రదాయికంగా పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ దేశాలు, ఇరాన్ మధ్య సమతుల్య వైఖరిని కొనసాగిస్తోంది. ఇది అందరితోనూ సమానంగా అని కాదు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల తర్వాత ప్రధాని మోదీ చెప్పిన దానిని బట్టి చూస్తే.. ఇజ్రాయెల్‌కు స్పష్టమైన మద్దతు ఇవ్వలేదు. అలా అని ఇజ్రాయెల్ దాడిని ఖండించనూలేదు. రష్యాతో భారత్‌కు చారిత్రక స్నేహం ఉంది. కానీ, అది రష్యా ఇజ్రాయెల్‌ను బహిరంగంగా విమర్శిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని రష్యా విదేశాంగ మంత్రి ఖండించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు సాయం అందిస్తామని చెప్పారు.ఇరాన్‌తో స్నేహాన్ని తార్కిక ముగింపునకు తీసుకెళ్లడానికి భారత్ చాలా కాలంగా సంకోచిస్తోంది. 1991లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు, ప్రపంచం కొత్త మలుపు తీసుకుంది. అమెరికాతో భారత్ సంబంధాలు బలోపేతం కావడం కూడా భారత్‌ను ఇరాన్‌కు దగ్గర కాకుండా నిరోధించాయి. 1990లో భారతదేశ ఆర్థిక సంక్షోభానికి అంతర్జాతీయంగా కొన్ని కారణాలు ఉన్నాయి. 1990లో ప్రారంభమైన గల్ఫ్ యుద్ధం భారత్‌పై ప్రత్యక్షంగా ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. ఆ ప్రభావం భారత్‌పై పడింది. చమురు ధరల పెరుగుదల, దిగుమతుల పరిమాణం పెరగడంతో 1990-91లో పెట్రోలియం దిగుమతి బిల్లు 200 కోట్ల డాలర్ల నుంచి 570 కోట్ల డాలర్లకు పెరిగింది. ఈ స్థితిలో మిత్రభేధం, మిత్ర లాభం పరిణామాలు బేరీజు వేసుకునే భారత్ మౌన ముని దీక్ష పట్టిందని విశ్లేషకుల అంచనా.

# జలదోపిడీని అడ్డుకోలేక రేవంత్ అబద్ధాలు

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రాష్ట్రం గురిం చి, రాష్ట్రంలోని ప్రాజెక్టుల గురించి అసలు అవగాహన లేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. సచివాలయంలో బనకచర్ల ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ దేవాదుల, బనకచర్ల ఏ బేసిన్లో ఉందని ఉత్తమ్ కుమార్‌ను అడిగారని, దీనిని బట్టి రేవంత్ కు తెలంగాణ ప్రాజెక్టుల మీద కనీస అవగాహన లేదన్నారు. 23 ఏళ్ల క్రితం గోదావరి బేసిన్‌లో ప్రారంభమైన దేవాదుల వివరాలే తెలియని సీఎం ఇక ఢిల్లీకి వెళ్ళి, సుప్రీంకోర్టుకు వెళ్ళి ఏపీ ప్రాజెక్టుల మీద కొట్లాడతాననడం హాస్యాస్పదమన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో హరీష్ రావు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ కు బేసిక్స్ తెలియవని, బేసిన్స్ తెలియవని హరీశ్ రావు అన్నారు. దేవాదుల ఏ బేసిన్ లో ఉందో రేవంత్ కు తెలియదని, ముఖ్యమంత్రి అశ్రద్ధ నిన్న బయటపడిందని విమర్శించారు.బనకచర్లపై రేవంత్ అసత్యాలు చెప్పారని, ఆంధ్రా దోపిడి అడ్డుకోమంటే తమపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు జల దోపిడిని అడ్డుకోమంటే సమావేశం పెట్టి మరీ అబద్దాలు చెప్పారని తెలిపారు. కాళేశ్వరానికి కేబినెట్ ఆమోదం లేదని ప్రకటించడం దుర్మార్గం అని, కేబినెట్ భేటీ గ్రీన్ సిగ్నల్ వచ్చాకే ప్రాజెక్టుపై ముందుకు వెళ్లామని, తమపై ఏదోక రకంగా బురద జల్లడం తప్ప మరేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నారు. కృష్ణా బేసిన్‌లో రాష్ట్రానికి 763 టిఎంసిల వాటా దక్కాలని బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు కేసీఆర్ పోరాడితే రేవంత్ మాత్రం 500 టిఎంసి లు ఇస్తే చాలు అంటున్నారని, దీనివల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున బనకచర్ల ప్రాజెక్ట్ ఆపడానికి సహకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తామ మద్దతిస్తామన్నారు. బనకచర్లపై సర్కార్ ను నిద్ర లేపింది బీఆర్ఎస్ అని, తాను ప్రశ్నిస్తేనే సీఎం ఢిల్లీకి లేఖలు రాశారని హరీష్‌రావు చెప్పారు. గోదావరిలో 968 టీఎంసీలు కాదని, కేసీఆర్ 1900 టీఎంసీలు అడిగారని, రేవంత్ 1000 టీఎంసీలు చాలంటున్నారని, వెయ్యి టీఎంసీలు ఇచ్చి బనకచర్ల కట్టుకోవచ్చని రేవంత్ అంటున్నారని అన్నారు.చంద్రబాబు దయాదాక్షిణ్యాల మీద ఆధారపడడం ఏంటి ? చంద్రబాబు మనకు నీళ్లు ఇచ్చేదేంటి.? తెలంగాణకు గోదావరిలో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చింది. మరో 20 టీఎంసీలు సూత్రప్రాయంగా ఆమోదించిందని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు మీద ఆంధ్రప్రదేశ్ ఆరు నెలల నుండి పనిచేస్తుంటే, కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాల రాస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిని కలుస్తూ కేంద్ర జల మంత్రిని కలుస్తూ ఆంధ్రప్రదేశ్ ముందుకు పోతుంటే అమాయకంగా ముఖ్యమంత్రి బనకచర్ల ఏ బేసిన్‌లో ఉందని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన సలహాదారుడు ఆదిత్యా దాస్ బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉంది అంటారని, అది ఉన్నది నంద్యాల జిల్లాలో అని, ముఖ్యమంత్రి అట్లంటే ఆయన సలహాదారుడు అంతకంటే గొప్ప ఘనుడుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే 968 టీఎంసీలు కేటాయిస్తూ జీవోలు ఇచ్చారని, కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ 968 లో 946 టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించామని గుర్తు చేశారు.

## మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్ :రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు గురువారం కొత్త మలుపు తిరిగింది. అప్పటి డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సంచలన విషయం బయట పెట్టారు. నాలుగవ సారి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు నిన్న మొన్నటి వరకు రివ్యూ కమిటీ ఆమోదంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పిన విషయం తెలిసిందే. కానీ తా జాగా ఒక్కసారిగా ఇది అప్పటి డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే జరిగిందని సిట్‌కు వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కొత్త మ లుపు తిరిగినట్టు అయింది. అమెరికా నుంచి వ చ్చిన తరువాత ప్రభాకర్ రావును సిట్ అధికారులు వరుసగా విచారిస్తున్నారు.ఈ నేపథ్యం లో గురువారం నాలుగోసారి ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. మాజీ డిజిపి మహేందర్ రెడ్డి చెపితే నే ఫోన్ ట్యాప్ చేసినట్టు ప్రభాకర్ రావు సిట్‌కు తెలియ జేయడంతో ఈ కేసులో మహేందర్‌రెడ్డిని కూడా సిట్ విచారణకు పిలుస్తుందా? లే దా అనే చర్చకు దారితీసింది. ఈ క్రమంలో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి స్టేట్‌మెంట్ తీసుకునే విషయంలో సిట్ అధికారులు ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని సమాచారం. ఈ కేసులో ఇప్పటికే సుమారు 600 ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. కాగా, ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని, విచారణలో చెప్పిన సమాధానాలే చెపుతుండటంతో అధికారులు అసహనం వ్యక్తం చేశారు. దీంతో ప్రభాకర్ రావుకు కల్పించిన రిలీఫ్‌ను సస్పెండ్ చేయాలని సుప్రీం కోర్టును ఆశ్రయించాలని సిట్ భావించింది. కానీ ఆయన ఏకంగా మాజీ డిజిపి పేరు బయట పెట్టడంతో ఇంకా ఇందులో ఎవరెవ్వరికి ప్రమేయం ఉందనేది సిట్ కూపీ లాగబోతున్నట్టు తెలిసింది.

## నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు అక్కడక్కడ వీచే అవకాశం వాతావరణ కేంద్రం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

కాకుండా నాటి మంత్రిగా చెబుతున్నానని ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు కట్టిన సంఘటన దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించిన ఈటెల ఇలాంటి కీలక అంశాలపై కేబినెట్ ఆమోదం లేకుండా కేసీఆర్ ఎప్పుడు నిర్ణయాలు తీసుకోలేదని, ఆనాడు కేసీఆర్ కేబినెట్లో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పుడు మీ సీఎం పక్కనే ఉన్నారని, అవసరమైతే వారిని అడిగితే స్పష్టంగా చెప్తారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ఈటెల ప్రశ్నించారు. ఆధారాలు అన్నీ ఇస్తామని స్పష్టం చేశారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారని, ప్రతి నిర్ణయం క్యాబినెట్ రాటిఫికేషన్ జరుగుతుందనాఇ, కాళేశ్వరం అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తానని అన్నారు. మీ శాఖలో ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా క్యాబినెట్ లో పెట్టండి అని కెసిఆర్ చెప్పే వారని, ఇది నిజం కాదంటే తాను దేనికైనా సిద్ధమని ఈటెల సవాల్ విసిరారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని, ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకుని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగిందని, తాను జైళ్లకు పోయిన, రక్తం చిందించి పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా ? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదని, జలయజ్ఞంలో ప్రాణహిత చేవెళ్ల 5 ఏళ్లలో పూర్తి చేసే ప్రాజెక్ట్ కదా ? ఎందుకు చేయలేదని నిలదీశారు.కమిషన్ త్వరగా పూర్తి చేసి అవినీతి నిగ్గు తేల్చాలని, బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుందన్నారు. బిజెపి ప్రాజెక్టులు కట్టడానికి వ్యతిరేకం కాదని, అధికారం అడ్డం పెట్టుకుని టెండర్ లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని, ఎటిఎంగా మార్చుకున్న కల్చర్ ను తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు. దమ్ముంటే రిపోర్ట్ మీద చర్యలు తీసుకోవాలని, కుంగి పిల్లర్లు రిపేరు చేసి నీళ్లు ఇవ్వాలని, అవినీతి చేసిన వారిని వదలపెట్టవద్దన్నారు. బనకచర్లలో కూడా తననుబంధనం చేయాలని చూస్తున్నారని, పోతిరెడ్డిపాడు పేరుతో అన్యాయంగా మన నీళ్లను తీసుకుని పోతుంటే దుర్మార్గం అని చెప్పి పులిబిడ్డలా కొట్లాడింది తానేనని, రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి జెండాకు ఎక్కింది నేను%ా%అవి ఎక్కడికీ పోవు..ఇప్పుడు బదనం చేయాలని చూస్తే ప్రజలు నమ్మరని ఈటెల స్పష్టం చేశారు.

## విమాన ప్రమాదంలో దెబ్బతిన్న బ్లాక్ బాక్స్

అహ్మదాబాద్ లో గతవారం కూలిపోయిన ఎయిర్ ఇండియా ఏఐ-171 నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్ బాక్స్ బాగా దెబ్బతింది. దీంతో బ్లాక్ బాక్స్ లోని డేటాను రికవరీ చేసేందుకు దానిని అమెరికాకు పంపే అవకాశం ఉందని ఒక నివేదిక తెలిపింది. ముఖ్యంగా విమానం క్రాష్ అయిన తర్వాత భారీగా మంటలు చెలరేగడంతో బ్లాక్ బాక్స్ కు సెగ తగిలింది. బ్లాక్ బాక్స్ పై భాగం కూడా అంటుకుంది. అయితే, ఆ నివేదిక వాస్తవంగా తప్పు అని భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో డైరెక్టర్ జనరల్ జివిజి యుగంధర్ పేర్కొన్నారు. అయితే ఆయన ఇక ఏ వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం భారీగా దెబ్బతిన్న బ్లాక్ బాక్స్ నుంచి డేటా సేకరించే టెక్నాలజీ మన వద్ద లేదు. అందువల్ల ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్ డిఆర్) విశ్లేషణకు వాషింగ్టన్ లోని నేషనల్ సేఫ్టీ ట్రాన్స్ పోర్ట్ బోర్డ్ ( ఎన్ టిఎస్ బి) ప్రయోగశాలకు పంపనున్నారు. ఇప్పటికేదారుణ ప్రమాద ఘటనపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబి) దర్యాప్తు చేస్తోంది.డేటా రికవరీ అయిన తర్వాత ఆ నివేదికను కూడా ఆ సంస్థతో ప్రభుత్వం విశ్లేషిస్తుంది. బ్లాక్ బాక్స్ నుంచి డేటాను సేకరించడానికి రోజులు లేదా నెలలు పట్టవచ్చు.

అయితే అది బ్లాక్ బాక్స్ కు ఏ మేరకు నష్టం జరిగిందన్న దాన్ని బట్టి ఉంటుందని నివేదిక పేర్కొంది. అహ్మదాబాద్ నుంచి లండన్ కు బయలు దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే ప్రమాదానికి గురైంది. ఈ విషాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బందితో సహా 274 మంది మరణించారు. విమానం క్రాష్ అయిన వెంటనే ఉవ్వెత్తున మంటలు ఎగసిపడ్డాయి. అగ్నిప్రమాదం వల్ల ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది. ఆ తీవ్రత ఎంత ఉంది అంటే,ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేలా రూపొందించిన బ్లాక్ బాక్స్ కూడా తీవ్రంగా దెబ్బతింది. దర్యాప్తు పూర్తి చేయడానికి మూడు నెలలు గడువుగా ఏఏఐబి నిర్ణయించింది. విమానం క్రాష్ అయిన రెండు రోజుల తర్వాత కాక్ పిట్ వాయిస్ రికార్డర్, (సివిఆర్) ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్ డిఆర్) ను స్వాధీనం చేసుకున్నారు. పైలెట్ సంభాషణలతో సహా కాక్ పిట్ లో ఆడియోలను సివిఆర్ సంగ్రహిస్తుంది. కాగా, ఫ్లైట్ డేటా రికార్డర్ తో కలిసి బ్లాక్ బాక్స్ లోసమాచారం ఉంటుంది.

## సాగురంగంలో ఎఐ వినియోగం



ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చేయూతతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఆధునికీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా గురువారం నెదర్లాండ్ దేశానికి చెందిన ఆరిక్వట్(ఎఆర్ఐక్యూటి) కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైతులకు ఒకేసారి సమాచారాన్ని అందించడం, రైతుల ఫిర్యాదులకు ఏఐ ఆధారంగా తక్షణ సూచనలు, సలహాలు ఇవ్వడం వంటి సేవలు అందించగలమని తెలిపారు.సీజనల్ గా పంటలకు వచ్చే చీడపీడలను మొబైల్ ఫోన్ కెమెరా ద్వారా స్కాన్ చేసి గుర్తించే టెక్నాలజీని తెలంగాణ రాష్ట్రంతో భాగస్వామ్యంగా తీసుకురావడానికి తాము ఆసక్తిగా ఉన్నట్లు వారు వెల్లడించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ నెదర్లాండ్ కంపెనీ ప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఏఐ సాంకేతికతను వెరిఫై చేసిన తర్వాత ప్రభుత్వ పథకాలలో ఏవిధంగా వాటిని సమర్థవంతంగా వినియోగించవచ్చునే అంశంపై అధ్యయనం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## రైతులను భయపెట్టిస్తున్న ప్రభుత్వం: మాజీ మంత్రి




సత్యమేవ జయతే - మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వం రైతుల చేతులకు సంకెళ్లు వేసి దొంగలు బందిపోట్లు మాదిరిగా భయపెట్టిస్తున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. ధన్వాడలో ఇథనాల్ కంపెనీ వ్యతిరేకించి జైలు కెళ్ళిన రైతులు మహబూబ్నగర్ జైలు నుంచి విడుదలయ్యారు. వారిని మాజీ మంత్రి పరామర్శించి మీడియాతో మాట్లాడారు. అణిచివేతలను ఎదిరించచే స్వభావం తెలంగాణ ప్రజలల్లో ఉందన్నారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు

## భూ నిర్వహితులకు 300 గజాల స్థలం- కలెక్టర్




సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ జిల్లా, ఉదండాపూర్ రిజర్వాయర్ భూ నిర్వసిత కుటుంబాలకు అన్ని వసతులతో కూడిన 300 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించేందుకు పనుల్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు గురువారం తన చాంబర్ లో రెవెన్యూ ఇరిగేషన్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు నిర్వసిస్తున్న కోసం అక్కడ నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంగన్వాడి ఫంక్షన్ హాల్ పనులను పూర్తి చేయాలన్నారు

## జూరాల ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తివేత



సత్యమేవ జయతే - జూరాల, మహబూబ్ నగర్ జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగడంతో గురువారం సాయంత్రం 4 గేట్లు తెరిచినట్లు ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు ఆల్మట్టి నారాయణపూర్ డ్యాం నుంచి 75000 క్యూసెక్కుల వరద నీరు ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నాలుగు గేట్ల ద్వారా15,500 క్యూసెక్కుల నీరు బయటకి విడుదల చేస్తున్నారు ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం 7.279 టీఎంసీలుగా ఉంది

## బైకును ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం.. వ్యక్తి దుర్మరణం



సత్యమేవ జయతే - మంచిర్యాలమంచిర్యాల : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట బుగ్గట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో వ్యక్తి మృతిచెందారు. ముల్కల్లకు చెందిన బొలిశెట్టి శ్రీనివాస్ (39) లక్షటిపేటలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్గా పనిచేస్తున్నారు. విధులు ముగించుకొని తన బైక్పై ఇంటికి బయలు దేరిన శ్రీనివాస్ను.. బుగ్గట్టు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో చెట్ల పొదల్లో పడి అక్కడికక్కడే మృతి చెందారు.తెల్లవారు జామున గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. చెట్ల పొదల్లో నుంచి మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శ్రీను మృతితో ముల్కల్ల లో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతివార్త తెలుసుకున్న స్నేహితులు, బంధువులు ప్రభుత్వ దవాఖానకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కాగా మృతుడికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు అభిరామ్, శ్రీజ లు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జూలై 9న దేశ వ్యాప్త సమ్మె.. గ్రామీణ బందును జయప్రదం చేయండి






### కార్మికులను, కర్షకులను మరిచిన మోడీ

### సి ఐ టి యు రాష్ట్రకమిటీ సభ్యులు కే. రాజయ్య...

సంగారెడ్డి జిల్లా సత్యమేవ జయతే న్యూస్ జూన్ 19. ఈరోజు తోషిబా పరిశ్రమలో జరిగిన కార్యకర్తల సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య హాజరై మాట్లాడారు.

జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను, గ్రామీణ బంధులను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్మిక ఉద్యోగ వివిధ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యోగులు కార్మికుల సమ్మె చేస్తున్నారని రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ బంద్కు పిలుపునిచ్చాయని వీక్ లో కార్మికుల రైతుల కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.దేశంలో ఏ ఒక్కరి సమస్యలు కూడా మోడీ ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆయన అన్నారు, మోడీ ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేకి అని ఆయన అన్నారు, మోడీ విధానాల పై కార్మికులు తిరగబడాలని అన్నారు. నాలుగు లేబర్ కోడు లకు రద్దు కోసం పోరాడాలని అన్నారు, వీటిని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. వారికి మరింత లాభం చేకూర్చి శ్రామికుల శ్రమను దోచుకునేందుకు వీలుగా ప్రధానమంత్రి మోడీ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారన్నారు. లేబర్ కోడ్ లో అమల్లోకి వస్తే 95% మంది కార్మిక వర్గం వెట్టి చాకిరిలోకి నెట్టబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని అన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ వంటి సదుపాయాలు అందని ద్రాక్షగా మారుతాయి అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అనంతరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు, బంగారు రాజు, పుల్లంరాజు, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తాం. పి .ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.



### -ధరణిలో వచ్చిన సమస్యలకు భూభారతిలో పరిష్కారం: సంజీవరెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే

### -నిజాంపేట మండలం, రామ్ రెడ్డి పేటలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన కలెక్టర్ , ఎమ్మెల్యే.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

### చౌక ధరల దుకాణం, ఎరువుల దుకాణాలు తనిఖీ

### ఎఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

సత్యమేవ జయతే -నిజాంపేట్రెవెన్యూ సర్వీసులు వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం నిజాంపేట మండలం రామ్ రెడ్డి పేట గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వం, రైతులు సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములను ఇతర భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతులు బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ సహాయం అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్లన రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ,గతంలో మాదిరి ఎక్కడో కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇక ఉండదన్నారు. ఎవరైనా వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా సర్వే జరిపి నిర్ణీత మ్యాప్ లో హద్దులు పేర్కొంటారని ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అటవీ రెవెన్యూ వివాదంలో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో రోడ్డు సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారత్ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్కు రావాల్సి వచ్చేదని, భూభారతి చట్టంతో 90% ఆర్డీవో, తాసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలు ఉంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తు రెవెన్యూ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేస్తారని ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను నిర్ణయిత వ్యవధిలో ఆర్డీవోలు, తాసిల్దారులు వారి స్థాయిలోనే దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు.

అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదే అని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములు బౌండరీ ఏర్పాటు చేసి కాపాడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వే జరిపించి వివాదాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. నిజాంపేట మండలం నుండి రామ్ రెడ్డి పేట గ్రామంలో ఉన్న రేషన్ షాపును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మూడు నెలలకు సరిపడా చేయాల్సిన రేషన్ బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు బియ్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి సరఫరా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. రేషన్ సరఫరాలో ( ఈపి ఓ ఎస్), ఈ-పాస్ ఆధారిత విధానాన్ని పరిశీలించి ,లబ్ధిదారుల వివరాలు యంత్రాల్లో సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశంపై అధికారులను ప్రశ్నించారు. సరఫరా ప్రక్రియ పారదర్శంగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు .ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణం ప్రారంభానికి వెనుక ముందు అవుతున్న వారికి మహిళా సమైక్య ద్వారా వారి గ్రూపు నుండి లక్ష రూపాయల రుణం అందించడం జరుగుతుందన్నారు.బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన వారం రోజుల్లో మొదటి బిల్లు వస్తుందన్నారు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ చేసిన తర్వాత లబ్ధిదారులతో ఇంటి నిర్మాణ ఖర్చులు ఇంటి నిర్మాణ సామాగ్రి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిర మహిళ నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో 275 ఇందిరమ్మండ్లు మంజూరు కాగా 110 నిర్మాణం పనులు ప్రారంభమైనట్టు అధికారులు కలెక్టర్కు తెలిపారు. అనంతరం నిజాంపేట మండల కేంద్రంలోని దుర్గ భవాని పెటిలైజర్స్ షాపును ఆకస్మిక తనిఖీ చేశారు విత్తనాలు ఎరువులు సరఫరా నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించారు రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు అందుబాటులో ఉండేలా చూడాలని నిల్వలు తరచూ తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. రైతుల హక్కులు కాపాడడంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం గా పేర్కొన్నారు. ఈ తనిఖీలలో స్టాప్ వివరాలు నిలువలను పరిశీలించారు. రైతులకు సరఫరా చేయబడి విత్తనాలు ఎరువులు పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని ప్రతి లావాదేవీ ఈపాస్ యంత్రాల ద్వారా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిజాంపేట మండల కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ , నారాయణఖేడ్ స్థానిక శాసనసభ్యులు సంజీవరెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఆకుపచ్చ పర్యావరణం సాధన లక్ష్యంగా చేపడుతున్న హరితహార కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కష్టపడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు తమ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించి కోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక చక్రవర్తి నిజాంపేట తాసిల్దార్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పై నుంచి దూకి యువతి ఆత్మహత్య

సత్యమేవ జయతే-హైదరాబాద్ హైదరాబాద్ నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతిచెందిన యువతిని సుష్మ(27)గా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు.




కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గంచెరువులో మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహం సుష్మదిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సుష్మ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది....

# వినియోగదారులకు నాణ్యమైన వంటకాలు అందించాలి: ప్రావీణ్య జిల్లా కలెక్టర్.






**సంగారెడ్డి మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ను  సందర్శించిన జిల్లా కలెక్టర్ . అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు).**

సత్యమేవ జయతే -సంగారెడ్డి గురువారం  మునిసిపల్, మెప్మా ఆధ్వర్యంలో వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని ప్రశాంతనగర్ కాలనీలో వీధి విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్  ను, అమ్మకం స్టాల్ లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య  మాట్లాడుతూ ... వీధి విక్రయదారులు తమ ప్రతిభను ప్రజలకు పరిచయం చేయడానికి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్స్ వంటి కార్యక్రమాలు ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. వినియోగదారులకు శుచి, శుభ్రత తో కూడిన నాణ్యమైన పదార్థాలు విక్రయించే వీధి వంటకాలకు డిమాండ్ ఎల్లప్పుడు ఉంటుందని కలెక్టర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో జరిగే వివిధ సంస్థలలో వారి ఉత్పత్తులను విక్రయించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పట్టణంలోని 25 మంది వీధి విక్రయదారులు ఈ ఫుడ్ ఫెస్టివల్లో పాల్గొని వారు తయారుచేసిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పిడి మెప్మా గీత, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలోచన వినూత్నం.. అందరికీ ‘పుస్తకం’

**ఆలోచన వినూత్నం.. అందరికీ ‘పుస్తకం’**
**- కోటగిరి పాఠశాలలో బుక్ బ్యాంక్**
**- పాఠ్య పుస్తకాల కొరత తీరుస్తున్న ‘పుస్తక నిధి’**
**- కొత్తగా వచ్చే విద్యార్థులకూ అందుబాటులో బుక్స్**



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ :  కోటగిరి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టి అమలుచేస్తున్నారు. పాఠశాలలో పుస్తక నిధి ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం బడిబాట కార్యక్రమంలో భాగంగా నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు.
కానీ ఈ పాఠశాలలో మాత్రం విద్యార్థులకు కొత్తవి అందిస్తూనే, గతేడాది తరగతులకు సంబంధించి పాత పాఠ్యపుస్తకాలు సేకరించి బుక్ బ్యాంకు ఏర్పాటు చేశారు. గతేడాది ఒక తరగతిలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రస్తుత తరగతి పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. ఒకవేళ కొత్తగా అడ్మిషన్లు వస్తే పుస్తకాల కొరత ఏర్పడుతుంది. ‘పుస్తక నిధి’ ఏర్పాటు చేయడంతో పుస్తకాల కొరతకు తావులేకుండా పోయింది.
చదువుకు ఆటంకం కలుగొద్దని..
విద్యార్థులు పాఠ్యపుస్తకాలు లేక ఇబ్బందులు పడకూడదని కొన్నేండ్లుగా బుక్ బ్యాంక్ నిర్వహిస్తున్నాం. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు పుస్తకాలు సేకరించి ఒక గదిలో భద్రంగా ఉంచుతున్నాం. తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ మీడియాలకు సంబంధించిన పుస్తకాలు సేకరిస్తున్నాం. విద్యార్థులతోపాటు పాలిటెక్నిక్, గురుకుల కళాశాలలో ప్రవేశాలకు లేదా ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి కూడా ఇస్తున్నాం.
%-% నాందేడ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు, కోటగిరి

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రమాదేవి



సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి అన్నారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండి, వారి వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ అకౌంట్, పిన్ నంబర్, ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే వంటి ఆన్‌లైన్ ట్రాన్‌జాక్షన్స్ సంబంధించిన పిన్ నంబర్, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. సుజాతనగర్‌లో ఫ్యాన్సీ షాప్ నిర్వహిస్తున్న ధరావత్ కైక అనే మహిళను నమ్మించి మోసం చేసిన ముగ్గురు వ్యక్తులు.. ఆమె ఫోన్‌లో ఫోన్ పే యాప్ ద్వారా రూ.30 వేలు బదిలీ చేసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు.. ఖమ్మంకు చెందిన షేక్ అన్వర్, చిలక ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సుజాతానగర్ ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ.. మరో నిందితుడు గొడుగు సంపత్ పరారీలో ఉన్నాడన్నారు. అతన్ని కూడా త్వరలో పట్టుకొని, జైలుకు పంపిస్తామని తెలిపారు.
ఎవరైనా ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడితే వాళ్లకు కఠినమైన శిక్ష పడుతుందన్నారు. ఈ కేసు దర్యాప్తును చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు నేతృత్వం వహిస్తున్నారన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే, 24 గంటలలోపు సైబర్ పోర్టల్ ద్వారా గాని, పోలీస్ స్టేషన్‌కు నేరుగా గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1930 ద్వారా గాని రిపోర్టు చే చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి : అందరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి



సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ :  వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ప్రజలందకి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కేశవాపురం, ఆరెగూడెం, కొలనుపల్లి, కొండూరు, బురహానుపల్లి, కాట్రపల్లి, పోతిరెడ్డిపల్లి, కిష్టాపురం, గన్నారం, తిరుమలాయపల్లి తదితర గ్రామాలలో మండల స్థాయి అధికారులతో కలిసి ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులు, నిర్మాణాలకు ఆమె శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారు.
రాబోయే రెండు నెలల లోపు ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్లు తప్పక అందజేస్తామన్నారు. గ్రామాల్లోని అర్హులైన ప్రజలందరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి తీరుతామన్నారు. రైతు భరోసానిధులు రైతులందరి ఖాతాలలో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ నాయక్, పలు శాఖల డీఈలు, ఏఈలు వాసం బాబురావు, తాళ్లపల్లి శ్రీ ప్రియ, కొయ్యడ చంద్రమోహన్, కూచన ప్రకాష్, మండల నాయకులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందజేత



సత్యమేవ జయతే మోమిన్ పేట్ :మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లబ్ధిదారులకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా  అందజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం మోమిన్ పెట్ మండల కేంద్రం లో %ాజీ=% గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా లిబితెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి మరియు వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్  విచ్చేయుచున్నారు . మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు , %ావీజ% చైర్మన్, మరియు డైరెక్టర్లు , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,మండల యూత్ కాంగ్రెస్,మండల ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ,మహిళా సెల్ ల అధ్యక్షులు మరియు సభ్యులు , సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు మరియు  కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జీవితం పై విరక్తితో రైలు కింద పడి వృద్ధురాలి ఆత్మహత్య



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. జీవితంపై విరక్తి చెంది ఆమె రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా రైల్వే ఎస్సై సాయి రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.
గురువారం ఉదయం 6.10 నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ సీహెచ్ సాగర్ వివరాల ప్రకారం.. నిజామాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో మహిళ (60) గుర్తు తెలియని కారణాలచే జీవితంపై విరక్తి చెంది రైలు క్రింద తల పెట్టి ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయంలో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని శవాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూంకు తరలించినట్లుగా ఎస్సై వెల్లడించారు.
మృతురాలి ఆచూకీ సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. మృతురాలికి సంబంధించిన ఏవైనా వివరాలు తెలిసినవారు 87126 58591 నిజామాబాద్ రైల్వే ఎస్సై నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరని పేర్కొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం



సత్యమేవ జయతే - బాన్సువాడ బాన్సువాడ : వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతీ ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం అవుతాయని ఏఎన్ఎం అనురాధ సూచించారు. కొయ్యగుట్ట తాండలో ఆశ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జ్వరం, జలుబు, ఇతర వ్యాధులతో బాధ పడుతున్నవారి వివరాలను సేకరించారు. అనారోగ్యానికి గురైతే సమాచారం అందించాలని, నిర్లక్ష్యం వహించకుండా బాన్సువాడ ప్రభుత్వ నవాఖానలో చికిత్స చేసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటి పరసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాండ వాసులకు ఆమె సూచించారు. అనురాధ వెంట ఆశ కార్యకర్త సక్కుబాయి తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట ధర్నా



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ :  గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నే సాబ్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కోటగిరి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని, కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.
కోటగిరి గ్రామపంచాయతీలో 30 మంది కార్మికులు పని చేస్తున్నారని, వారికి మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, వేతనాలు చెల్లించకపోతే వారు ఏం తినాలని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని చెల్లించే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అనంతరం కార్యాలయంలో ఎంపీడీవో చాంబర్ ఎదుట పంచాయతీ కార్మికులు బైఠాయించారు. వెంటనే వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ ధర్నా లో సిఐటియు జిల్లా నాయకులు నాగన్న, పంచాయతీ కార్మికులు ఉన్నారు.

## సుజాతనగర్‌లో ఎరువుల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు



సత్యమేవ జయతే - భద్రాద్రి కొత్తగూడెంభద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లోని  విత్తనాల, ఎరువుల దుకాణాలను పోలీసులు తనిఖీ చేశారు. రైతులు సాగు పనులు ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో నఖిలీ విత్తనాలను నివారించేందుకు గాను ఫెర్టిలైజర్ షాపులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా షాప్ లైసెన్సులు, షాపులో నిర్వహించే స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులను, విత్తనాల ప్యాకెట్లను, ఎరువులకు సంబంధించి రిజిస్టర్లను, పెస్టిసైడ్స్ వివరాలను, గోడౌన్ లైసెన్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల విక్రయంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సమాచారం అందివ్వాలని సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలి



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాగ్రత్తలు పాటించాలని మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పిలుపునిచ్చారు. సింగరేణి మండల పరిధిలోని గేటు రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు సత్రం సతీమణి బానోత్ సరోజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. సరోజ సంస్మరణ సభ గురువారం రేలకాయలపల్లి లో జరిగింది. రాములు నాయక్ సంస్మరణ సభకు హాజరై సరోజ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త సంక్రాంతో పాటు ఆమె కుమారులు కూతుర్లను పరామర్శించి ఓదార్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల కాలంలో అనేకమంది గుండెపోటుతో మరణిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అందరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, పున్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరోలాల్, నాయకులు అజ్మీర వీరన్న, బానోతు రామ్మూర్తి, అడప పుల్లారావు, కడియాల రాజు, బానోత్ శంకర్, భూక్య రమణ, వికాస్, గణిత సత్యనారాయణ, ముత్యాలరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ లక్ష్మికి ఎమ్మెల్యే కూనంనేని నివాళి



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : సారా వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గోల్కొండ లక్ష్మి (89) మరణం తీరని లోటు అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నివసించే గోల్కొండ లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలిసిన ఎమ్మెల్యే కూనంనేని రుద్రంపూర్‌లోని ఆమె నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు,
లక్ష్మి సిపిఐ పార్టీలో క్రియాశీలకంగా ఉండడమే కాకుండా, మహిళా సమాఖ్య సభ్యురాలుగా మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందని తెలిపారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటమే ఆమె అజెండాగా పనిచేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ పార్టీ నాయకులు సాబీర్ పాషా, గనిగళ్ల వీరస్వామి, వంగ వెంకట్, రమణమూర్తి, కొవ్వూరి రాజేశ్వరరావు, సందిరి గోపాల్, మైలా రాజేశ్వరరావు, ముంతాజ్, లక్ష్మి ఉన్నారు.

## పోలీసులు అక్రమ కేసులు పెట్టటం సమంజసం కాదు



సత్యమేవ జయతే - మహబూబాబాద్‌మహబూబాబాద్ : ఉద్దేశపూరితంగా పోలీసులు అక్రమ కేసులను నమోదు చేయడం కరెక్ట్ కాదని సామాజికవేత డాక్టర్ వివేక్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం సెప్టెంబర్‌లో వరదలు వచ్చినప్పటి నుంచి జిల్లాలోని అన్ని మండలాల్లో తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాన్నారు. వాటిని జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు కావాలనే తనపై అక్రమ కేసులను నమోదు చేయిస్తున్నారని తెలిపారు.
ఈ నెల 12న జిల్లా కేంద్రంలో తమకు సంబంధించినవారు కార్యక్రమాలు చేశారని ముగ్గురిపై పోలీసులు కేసుల నమోదు చేశారు. గతంలో కూడా అనేక మంది పలు కార్యక్రమాలు చేసిన వారిపై మాత్రం కేసులను నమోదు చేయలేదన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని తప్పు చేసిన ప్రతి వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఉద్దేశపూర్వకంగా నమోదుచేసే కేసులను మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు భీమా నాయక్, శివ, సూర్య ప్రకాష్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కోలాటం ఆడిన మహిళలు



స్సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ మండలంలోని కిష్టాపురంలో మహిళలంతా గురువారం కోలాటాలు ఆడారు. గ్రామ ప్రధాన కూడలిలోని దుర్గామాత ఆలయం మీద పసుపు కుంకుమలతో అందంగా అలంకరించారు. నీళ్ల బిందెలు, వేప మండలను మధ్యలో పెట్టుకుని గ్రామంలోని మహిళలు సామూహికంగా నృత్యాలు చేస్తూ వాన పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు.
మృగశిర కార్తె ముగింపు దశకు వచ్చినప్పటికీ వరుణ దేవుడు కరుణించడం లేదని, దీంతో తాము సాగు చేసుకున్న పంటలను ఎండిపోతున్నాయని పాటల్లో ఆవేదన వ్యక్తం చేశారు. వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ కోలాటమాడి దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళల కోలాటం నేపథ్యంలో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# అనుమతుల పేరుతో చెరువు మట్టి అక్రమ రవాణా?..పట్టించుకోని అధికారులు

సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : అనుమతుల పేరుతో చెరువు మట్టి అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మట్టి రవాణా మూడు పువ్వులు, ఆరుకాయలుగా కొనసాగుతోంది. వందల ట్రిప్పులకు అనుమతి తీసుకుని వేల ట్రిప్పుల్లో చెరువు మట్టిని ఇటుక బట్టీకి జేసీబీతో బుధవారం రాత్రి తరలిస్తుండగా రైతులు గొడవకు దిగినట్లు సమాచారం. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. నర్సింహులపేట మండలం పెద్ద నాగారంలోని ముత్యాలమ్మ చెరువు మట్టి అక్రమ తరలింపుపై కలెక్టర్ దృష్టి సారించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.
చెరువును కాపాడాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి అక్రమ అనుమతులు ఇచ్చి చెరువులను చెరబడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు, కుంటలో ఇష్టా రాజ్యంగా మట్టి తోలడంతో పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి వేల ట్రాక్టర్లతో చెరువు మట్టిని అనధికారికంగా విక్రయిస్తున్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# బనకచర్ల వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎడారి..! : పెద్ది సుదర్శన్ రెడ్డి



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : గోదావరి %-% బనకచర్ల లింకు ప్రాజెక్టు వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎడారిగా మారనుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరి, కృష్ణా జలాల గురించి తెలియని వాడు.. తెలంగాణ నీటి వనరులను ఎలా కాపాడుతాడు అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. హనుమకొండ జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.
రేవంత్ రెడ్డి వెకిలి మాటలను ఖండిస్తున్నాం. చిన్న పగుళ్ల సాకు చూపి కాళేశ్వరం కూలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే కాళేశ్వరాన్ని పండబెట్టి రైతుల పొలాలను ఎండగొట్టింది. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నారు.. రేవంత్ రెడ్డి వేసే డబ్బులు రైతు భరోసా కాదు ఎన్నికల భరోసా అని సుదర్శన్ రెడ్డి విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారంగా ఇప్పటివరకు రైతులకు ప్రతి ఎకరాకు రూ. 25000 బకాయి పడ్డది. ఆ నగదు రైతుల ఖాతాలో వేస్తేనే కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నట్టు. రైతులు చైతన్యవంతులు, తెలివిగలవారు, కాంగ్రెస్ ఎన్నికలప్పుడే రైతుబంధు వేస్తుందని అర్థం చేసుకున్నారు. సీఎం రేవంత్‌కు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వనరులపై కనీసం అవగాహన లేదు అని పేర్కొన్నారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరందించే దేవాదుల ప్రాజెక్టు ఏ బేసిన్‌లో ఉందో కూడా రేవంత్ రెడ్డికి అవగాహన లేని వీరా తెలంగాణ హక్కులను కాపాడేది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలను ఎడారిగా మార్చే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు, సాగునీటి అవసరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించుకున్న, అభివృద్ధి పరుచుకున్న పాకాల, ఘణపురం, లక్నవరం రిజర్వాయర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయడానికి తప్పు పడుతున్నాం. కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజల హక్కుగా రావలసిన నీటి వనరులను కాపాడే చిత్తశుద్ధి లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మంత్రులు సీతక్క, సురేఖలు, ఎమ్మెల్యేలు, కనీసం నోరు మెదపడం లేదు అని సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు.
కుట్రపూరితంగా కాళేశ్వరంలో నీటిని నిల్వ చేయకపోవడం వల్ల ఎస్సారెస్పీలోని డీబీఎం 38 కాల్వ పూర్తిగా ఎండిపోయి రైతుల పొలాలు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మార్చినాటికే నీళ్ళు ఇవ్వలేమని చేతులెత్తేశారు. అదే కేసీఆర్ హయాంలో ఎర్రటి ఎండలు మే నెలలో సైతం నీటిని విడుదల చేసిన ఘనత దక్కుతుంది. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు తెలంగాణ ప్రజల అవసరాలు తెలియని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎలా కాపాడుతాడు. రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీటి దోపిడీకి గోదావరి బనకచర్ల కడుతుంటే రేవంత్ రెడ్డి ఎలా అడ్డుకుంటాడు. రేవంత్ రెడ్డి వారి గురువు చంద్రబాబు నాయుడు ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాడు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి గోదావరి, కృష్ణా జిల్లాలపై కనీస అవగాహన లేకుండా.. పరిపాలన సాగిస్తున్నందుకు తెలంగాణ ప్రజల హక్కులను కోల్పోయేలా చేస్తున్నందుకు వారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, నార్లగిరి రమేష్, పులి రజనీకాంత్, బండి రజనీ కుమార్, శోభన్ కుమార్, నయీముద్దీన్, సల్వాజి రవీందర్రావు, జానకి రాములు, అఫ్జల్, రామ్మూర్తి, (పెద్ది) మూటిక రాజు, రాజ్ కుమార్, శరత్ చంద్ర, వీరస్వామి, రాకేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో రైతుబంధు అమలు చెయ్యాలి.. మంత్రి తుమ్మలను కలిసిన బీఆర్ఎస్



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లాలో పలు మండలాలకు చెందిన రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం నిలిపివేయడంపై రైతులు మండిపడుతున్నారు. జిల్లాలోనిదాదాపు 9 మండలాల రైతుల ఖాతాలో రైతు భరోసా జమకాలేదు. దీంతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డితోపాటు ఆయా మండలాలకు చెందిన రైతులతో కలసి సబిత ఇంద్రారెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతి పత్రం అందచేశారు. తక్షణమే ఆయా రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.

- ఆ పది మండలాలకు రైతు భరోసా రద్దు!

రంగారెడ్డి జిల్లాలోని పది మండలాల్లో రైతుభరోసా పథకాన్ని రద్దు చేయడంపై రైతులు భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రైతులు తమ పొలాల్లోనే నిరసన వ్యక్తంచేస్తూ.. రేవంత్ సర్కార్‌పై పోరుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి రైతులకు మద్దతుగా నిలిచారు.
రైతుభరోసా ఎలా నిలిపేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, బాలాపూర్, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్, హయత్‌నగర్, రాజేందర్‌నగర్, శంషాబాద్ తదితర మండలాల్లో ఉన్న రైతులకు రైతుభరోసా బ్యాన్ చేశారని సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ నగర శివారుల్లో ఉన్న రైతులు ఎక్కువ శాతం ఆకుకూరలు, కూరగాయలు పండించేవారని గుర్తుచేశారు.
రవాణా సౌకర్యం, మార్కెట్ అందుబాటులో ఉండటం, త్వరగా చేతికొచ్చే పంటలు కనుక రైతులు కూరగాయలు, ఆకుకూరలపై ఎక్కువ దృష్టి పెట్టేవారని చెప్పారు. హైదరాబాద్ శివారు మండలాల్లో ఉన్న రైతులకు రైతుభరోసాను బ్యాన్ చేయడం ఏమిటని మండిపడ్డారు. వారికి రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతులకు అండగా నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన రైతుబంధుకు కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## జీహెచ్ఎంసీ అధికారిపై కాంగ్రెస్ కార్పొరేటర్ దౌర్జన్యం.. విధులు బహిష్కరించిన ఉద్యోగులు

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : జీహెచ్ఎంసీ అధికారిపై రహ్మత్ నగర్ కాంగ్రెస్ కార్పొరేటర్ దౌర్జన్యాల్ని నిరసిస్తూ యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులు, సిబ్బంది విధుల్ని బహిష్కరించారు. యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఏ.బాలరాజ్‌ను రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అసభ్య పదజాలంతో దూషించి దాడికి యత్నించారు. తన అనుచరులతో కలిసి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి చేసిన దౌర్జన్యాలు, దాదాగిరిని నిరసిస్తూ యూసుఫ్‌గూడ సర్కిల్



కార్యాలయం ఎదుట అధికారులు, సిబ్బంది ఆందోళనకు దిగారు. కార్పొరేటర్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని.. లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి నుంచి తమకు ప్రాణహాని ఉందని.. ఆయనతో పాటు అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మండిపడ్డ నిరంజన్ రెడ్డి

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకే ఎక్కువ ప్రయత్నం చేస్తున్నది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. బనకచెర్ల ద్వారా ఆంధ్రాకు సాగునీటిని తరలించుకు పోయే ప్రయత్నాలకు ఈ ప్రభుత్వం సహకరిస్తుంది అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించిన తర్వాతనే ఈ ప్రభుత్వం బనకచెర్ల విషయంలో స్పందించింది. అఖిలపక్ష సమావేశంలో రాజకీయాలు మాట్లాడడంతో పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయన సమావేశం నుండి బయటకు వచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అయిన వద్దిరాజును కించపరిచినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడారు. సీఎంకు ఈ విషయంలో ఏదో పాండిత్యం ఉన్నట్లు మాట్లాడారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏదో సాధించినట్లు వారిని పొగిడారు అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు.

– సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం..

కేంద్ర అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఒప్పందంగా చిత్రీకరించడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం.. సమావేశంలో ఎవరు ఏం మాట్లాడినా రికార్డ్ చేస్తారన్న విషయం తెలియకపోవడం విడ్డూరం. మొత్తం సమావేశంలో బనకచర్లను ఖచ్చితంగా అడ్డుకుని తీరతాం అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి ఎందుకు చెప్పడం లేదు..? పాలమూరు %–% రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.32,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఖర్చు చేసింది.. ఇక్కడ కేవలం 172 ఎకరాలు మాత్రమే సేకరించాల్సి ఉంది.. ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తయ్యాయి. పాలమూరు కరువును శాశ్వతంగా రూపుమాపే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. మిగిలిన పనులు పూర్తి చేసి వెంటనే నీటి కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పట్టించుకోవడం లేదు అని నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

– ముఖ్యమంత్రి హోదాకు అది తగదు..

రేవంత్ మాట్లాడే భాష ఆయనకు అందంగా అనిపించవచ్చు.. కానీ ముఖ్యమంత్రి హోదాకు అది తగదు.. మీరు మాట్లాడే భాష మీ వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. కృష్ణా నీళ్ల విషయంలో తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది.. తెలంగాణ పోరాటమే నీళ్ల కోసం జరిగింది.. ఏపీలో కేవలం తెలుగుగంగకు మాత్రమే నీటి కేటాయింపు ఉంది.. కానీ ఆంధ్రాలో 300 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు నిర్మించుకున్నారు.. ప్రస్తుతం కృష్ణా నదిలో తగినంత నీరు అందుబాటులో లేదు. కృష్ణా బేసిన్‌కు కాళేశ్వరం ద్వారా సాగునీటిని తరలించాలన్న ఆలోచన కేసీఆర్‌కు ఉన్నది. తెలంగాణ ప్రయోజనాలు, ఇక్కడి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన ప్రాంతాలకు సాగునీరు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. దీనికి నిన్న, నేడు, రేపు ఎప్పటికి కట్టుబడి ఉంటాం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

– కేసీఆర్ లేకుంటే, తెలంగాణ తేకుంటే రేవంత్ రెడ్డి ఎక్కడ..?

కేసీఆర్ లేకుంటే, తెలంగాణ తేకుంటే రేవంత్ రెడ్డి ఎక్కడ ఉండేవాడు.. ప్రతి అంశంలో తెలంగాణను కించపరిచి, తెలంగాణను అవహేళన చేసి మాట్లాడడం తగదు.. ఇదొక మానసిక రుగ్మత అనిపిస్తుంది. అఖిలపక్షంలో ప్రతిపక్ష పార్టీలను ఎందుకు పిలుస్తారు? ప్రభుత్వ ఉద్దేశం ఏంటో చెప్పాలి.. కానీ అధికారుల ముందు రాజకీయాలు ఎలా మ్లాట్లాడతారు? బనకచెర్ల ప్రాజెక్టు




నేపథ్యంలో నాగార్జున సాగర్ కాలువలను వెడల్పు చేస్తున్నది.. ఇది రాష్ట్ర విభజన చట్టానికి వ్యతిరేకం.. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా నిలదీయడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా సాగునీటి పంపకాలు, ప్రాజెక్టుల గురించి అపెక్స్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కోరడం లేదు? అపెక్స్ సమావేశం ఏర్పాటు చేయకుంటే ప్రాజెక్టులకు అనుమతులు ఎలా వస్తాయి? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

– రేవంత్ రెడ్డికి సాగునీటి అవసరాల గురించి ఏ మాత్రం అవగాహన లేదు..

బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి ఫీజబులిటీ లేకున్నా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించగానే రూ.82 వేల కోట్లు ఖర్చయ్యే పథకానికి ఏకంగా 50 శాతం భరిస్తామని హామీ ఇవ్వడం దేనికి నిదర్శనం.. తెలంగాణ మీద బీజేపీకి ఉన్న కక్షకు ఇది నిదర్శనం.. ఇది తెలంగాణకు గొడ్డలిపెట్టు. కనీసం తెలంగాణను సంప్రదించాలన్న ఉద్దేశం కూడా కేంద్రానికి లేదు. నదుల అనుసంధానం కింద ఇది ఇంటిగ్రేట్ అవుతుందని ఏపీ కేంద్రాన్ని ఒప్పించుకుంది. తెలంగాణ ప్రభుత్వానికి అధికారం మీద తప్ప ప్రజాప్రయోజనాలు, ప్రాంత ప్రయోజనాల మీద ముందు చూపు లేదు. ఏ ప్రాజెక్టు, ఏ నది నుండి ఎంత నీళ్లు వస్తాయి అని పూర్తి అవగాహన ఉన్న కేసీఆర్‌ను వదులుకున్నామని తెలంగాణ రైతాంగం భావిస్తున్నది. కానీ రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్ర ఈ సాగునీటి అవసరాల గురించి ఏ మాత్రం అవగాహన లేదు.. మీడియా సమావేశంలో రేవంత్ అడ్డగోలుగా మాట్లాడుతుంటే మంత్రులు వారించరా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు.

– చంద్రబాబుకు ఎందుకు లేఖ రాయడం లేదు?

నిజంగా రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అయితే ఇన్నేళ్లు మేము సాగునీళ్లు కోల్పోయినం అని అధికారంలోకి వచ్చిన మొదటిరోజే కేంద్రానికి నీళ్లను కేటాయించాలని లేఖ రాయ్యాల్సింది. గోదావరి నుండి బనకచర్లకు నీళ్లను తీసుకపోతున్న నేపథ్యంలో మరి ఇప్పటికే కృష్ణా నది నుండి నీళ్లు తీసుకుపోతున్నందున ఇక మీదట కృష్ణా నది నుండి నీళ్లు తీసుకుపోవద్దని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఎందుకు లేఖ రాయడం లేదు? ప్రభుత్వానికి ఒక విధానం లేదా? ఇప్పటి వరకు తీసుకువెళ్తున్న నీళ్లను బంద్ పెట్టాలని ఎందుకు అడగడం లేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

– నిజంగా ఉరి తీయాల్సి వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉరి తీయాలి

ముఖ్యమంత్రి స్థానానికి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు.. నిజంగా ఉరితీయాల్సి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉరితీయాలి అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు, పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టినందుకు, రూ.15 వేలు రైతుభరోసా ఎగ్గొట్టినందుకు, రూ.4000 వేల ఫించన్ ఇవ్వనందుకు, క్వింటాలుకు బోనస్ రూ.500 బోనస్ ఎగ్గొట్టినందుకు మీ ప్రభుత్వాన్ని ఉరితీయాలి. రెండు లక్షల ఉద్యోగాలు ఏడాది లోపల ఇస్తామని ఇవ్వనందుకు మీ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు ఉరితీయాలి. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వనందుకు మీ ప్రభుత్వాన్ని ఉరితీయాలి అని నిరంజన్ రెడ్డి అన్నారు.

పదేళ్లలో పూర్తి చేసిన ప్రాజెక్టుల గురించి చెప్పమంటారు.. తెలంగాణలో ప్రాజెక్టులను పూర్తి చేసిందే కేసీఆర్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటి మీద, నీటి ప్రాజెక్టుల మీద, పరివాహక ప్రాంతాల మీద అవగాహన, చిత్తశుద్ధి లేదు. పాలమూరులో నాలుగు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం .. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డంకులు వేసినా రూ.32,500 కోట్లతో పనులు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మిగిలిన పనులు పూర్తి చేయకుండా రేవంత్ రెడ్డి ఏడాదిన్నరగా కాలయాపన చేస్తున్నారు.. పాలమూరు ఎత్తిపోటతల పనులను ఏ కారణం చేత ఎందుకు ఆపారో రేవంత్ ప్రజలకు చెప్పాలి. నీళ్లు లేని చోట కొడంగల్ ఎత్తిపోతల చేపట్టారు.. దాని భవిష్యత్తు ఏమవుతుందో వేచిచూడాలి అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వ చేతగాని తనాన్ని, ఏపీకి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ వైఖరిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ మీద, హరీష్ రావు మీద నెపం పెడుతున్నారు.. రేవంత్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా హర్షించరు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకున్నది. పొరుగు రాష్ట్రాలతో సఖ్యతగా ఉండడం పాలకుల లక్షణం.. కానీ తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్, కేసీఆర్ పట్టుబడతారు అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆర్ట్స్ కాలేజీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు

సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బిఏ, బీకాం, బీఎస్సీ, 2,4,6(రెండవ, నాలుగవ, ఆరవ) సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య వల్లూరి రామచంద్రం, కేయు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ పాల్గొని ఫలితాలను ప్రకటించారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి గల కళాశాలలో పరీక్షల ఫలితాలు వెనువెంటనే విడుదల చేయడం జరుగుతుందని, ఉత్తీర్ణత శాతం కూడా బాగా పెరుగుతుందని ఆయన అన్నారు.

ఇందులో రెండవ సెమిస్టర్ లో 1255 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 1236 మంది పరీక్ష రాయగా 620 మంది విద్యార్థులు (50.16) శాతం ఉత్తీర్ణత సాధించారు. 4(నాలుగవ), సెమిస్టర్ లో 952 మంది రిజిస్టర్ చేసుకోగా 927 మంది పరీక్ష రాయగా 540 మంది విద్యార్థులు (58.25%) ఉత్తీర్ణిత సాధించారు, అదేవిధంగా 6(ఆరవ సెమిస్టర్ లో) 765 మంది రిజిస్టర్ చేసుకోగా 742 మంది పరీక్ష రాయగా 582 మంది విద్యార్థులు 78. 44) శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో 59.97% ఉత్తీర్ణత సాధించినట్లు ఉపకులపతి పేర్కొన్నారు.

2. బి ఏ విభాగం రెండవ సెమిస్టర్ లో 345 మంది మహిళలు పరీక్షకు హాజరు కాగా, 160 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా 112 పురుషులు పరీక్షకు హాజరుకాగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీకాం విభాగంలో 154 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బీకాం ఫైనాన్స్ విభాగంలో మహిళా విద్యార్థులు 22 మంది పరీక్ష రాయగా ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు.

పురుష విద్యార్థులు ఆరుగురు పరీక్ష రాయగా, ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో మహిళలు 317 మంది పరీక్ష రాయగా 124 మంది ఉత్తీర్ణత సాధించారు. 200 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 137 మంది ఉత్తీర్ణత సాధించారు.




అదేవిధంగా బిఏ ఆనర్స్ విభాగంలో మహిళలు 18 మంది పరీక్ష రాయగా 8 మంది ఉత్తీర్ణత ఇద్దరు పురుష విద్యార్థులు పరీక్ష రాయగ ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

నాలుగవ సెమిస్టర్ లో బీఏ విభాగంలో మహిళలు 230 మంది పరీక్ష రాయగా 121 మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 72 మంది పరీక్ష రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తిరిత సాధించారు. బీకాం విభాగంలో 153 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 90 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 66 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో 223 మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా 113 మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 133 మంది పరీక్ష రాయగా 107 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ (సోషయాలజీ) విభాగంలో 14 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ఐదు మంది పాస్ అయ్యారు. ఆరుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ విభాగంలో ఐదు మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు, పురుష విద్యార్థులు ఒక్కరు పరీక్ష రాయగా ఒకరు ఉత్తీర్ణత సాధించారు.

ఆరవ సెమిస్టర్ బిఏ విభాగంలో 197 మంది మహిళా విద్యార్థుల పరీక్ష రాయగా, 160 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. కామర్స్ విభాగంలో 96 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 59 మంది ఉత్తీర్ణత సాధించారు, 71 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారు.

బీఎస్సీ విభాగంలో 177 మంది మహిళలు పరీక్ష రాయగా 119 మంది ఉత్తీర్ణత సాధించారు, 121 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 108 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ సోషియాలజీ విభాగంలో 11 మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. నలుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా నలుగురు వ్యక్తిగత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ విభాగంలో ఐదుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఐదుగురు పాసయ్యారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీలత పరీక్షల నియంత్రణ అధికారి సుధీర్, డాక్టర్. గిరిప్రసాద్ అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య : గూడూరి మల్లేశం

సత్యమేవ జయతే – రామాయంపేటరామాయంపేట ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ గూడూరి మల్లేశం పేర్కొన్నారు. గురువారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ కళాశాలల్లో




విద్యార్థులకు అనుబవజ్ఞులైన అధ్యాపకులతో బోధిస్తారన్నారు. ఉపకార వేతనాలు కూడా విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు బాలప్రకాశ్, యాదగిరి, స్వామి తదితరులు ఉన్నారు.

## ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. .వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సికిల్ సెల్ ఎనీ మియా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనా కార్యక్రమం 2023 సంవత్సరంలో గౌరవ ప్రధానమంత్రి గారిచే ప్రారంభించబడింది. సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి సాధారణంగా గిరిజన జనాభాలో అధికంగా కనిపిస్తుంది. ఈ వ్యాధిని 2047 నాటికి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రస్తుతం దేశంలోని 17 హై ఫోకస్ రాష్ట్రాలలోని 278 జిల్లాలలో ఈ కార్యక్రమం అమలవుతుంది. సికిల్ సెల్ ఎనీమియా అంటే సాధారణంగా రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రంగా మధ్యలో నొక్కబడినట్లుగా ఉంటాయి. కానీ సికిల్ సెల్ ఎనీమియా కలిగిన వారిలో ఎర్ర రక్త కణాలు కొడవలి లేదా చంద్రవంక ఆకారంలో ఉంటాయి. సాధారణంగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 90 నుండి 120 రోజులు కానీ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన వారిలో ఎర్ర రక్త కణాల జీవితకాలం 10 నుండి 20 రోజులు కాబట్టి వీరు రక్తహీనతకు గురి అవుతారని తెలిపారు. కావున సికిల్ సెల్ ఎనీమియా కలిగిన వారిని గుర్తించి తగు చికిత్స చేసినట్లయితే సికిల్ సెల్ ఎనీమియా వలన కలిగే అనర్థాలను తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా మన జిల్లా పరిధిలోని చెంచు మరియు ఆదివాసి ప్రజలలో ఈ వ్యాధి గురించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో వికారాబాద్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామచంద్రయ్య మరియు వివిధ విభాగాల హెచ్ ఓ డి లు, జన్ మన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ రోహిత్, డిప్యూటీ డెమో వి శ్రీనివాసులు, మహేష్ కుమార్ మరియు జిజిహెచ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టేకాఫ్ అయిన కొద్దిసేపటికే.. తిరుపతి వెళ్తున్న స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక సమస్య




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో వెంటనే ఆ విమానం వెనక్కి మళ్లింది. స్పైస్‌జెట్‌కు చెందిన విమానం హైదరాబాద్ నుంచి తిరుపతి వెళు ్తన్నది. ఈ క్రమంలో శంషాబాద్ విమానాశ్రం నుంచి బయల్దేరిన 10 నిమిషాలకే విమానంలో సాంకేతిక సమస్యను సిబ్బంది గమనించారు. దీంతో అప్రమత్తమైన పైలట్ ఏటీసీ సమాచారం అందించారు.

అధికారులు విమానాశ్రయంలో దించేందుకు అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో విమానాన్ని వెనక్కి మళ్లించిన పైలట్.. సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, విమానంలో 80 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిని ఇతర విమానాల్లో తిరుపతికి పంపించేందుకు విమానయాన సంస్థకు చెందిన అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇద్దరు అధికారులకు జైలు

**- ఐఏఎస్ అరవింద్‌కుమార్, మరో అధికారి ప్రసూనాంబకు 2 వారాలపాటు జైలు శిక్ష**

**- కోర్టు ధికరణ కేసులో హైకోర్టు తీర్పు**



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మూసీ సుందరీకరణ చర్యల్లో భాగంగా ఎస్ రాంరెడ్డి అనే యజమాని నుంచి సేకరించిన భూమికి ప్రత్యామ్నాయంగా స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని గతంలో ఇచ్చిన హామీని అమలు చేయని ఐఏఎస్ అధికారితోపాటు మరో అధికారికి హైకోర్టు జైలు శిక్షను విధించింది. సేకరించిన భూమికి ప్రత్యామ్నాయంగా భూమిని కోల్పోయిన యజమానికి 2016లో కేటాయించిన 666.67 చదరపు గజాల ప్లాటును రిజిస్ట్రేషన్ చేస్తామని పలుమార్లు ఇచ్చిన హామీని అమలు చేయలేదన్న కోర్టు ధికరణ పిటిషన్‌లో ఈ ఉత్తర్వులను జారీచేసింది.గత మధ్యంతర ఉత్తర్వులను మూడు నెలల్లో యజమానికి ప్లాటును రిజిస్ట్రేషన్ చేసివ్వకపోతే ప్రతివాదులైన మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా గతంలో చేసిన అరవింద్ కుమార్, భూసేకరణ అధికారిగా చేసిన మరో అధికారి ప్రసూనాంబకు రెండు వారాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. రూ.1000 చొప్పున జరిమానా చెల్లించాలని, లేనిపక్షంలో వారం పాటు అదనంగా జైలు జీవితాన్ని గడపాలని షరతు విధించింది. ఈ మేరకు జస్టిస్ సీవీ భాసర్‌రెడ్డి తీర్పు వెలువరించారు. మూసీ నది సుందరీకరణ కోసం భూసేకరణ జరిపినప్పుడు ఉప్పల్ భగాయత్‌లో ఎస్ రాంరెడ్డి భూమిని కోల్పోయారు. ఆయనకు కేటాయించిన ప్లాటు రిజిస్టర్ చేయించాలని గత ఫిబ్రవరిలో హైకోర్టు మధ్యంతర ఆదేశాలిచ్చింది. వాదనలనంతరం తాజా తీర్పునిచ్చింది.

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో బిగుస్తున్న ఉచ్చు.**
**-%డీజీపీ, అడిషనల్ డీజీపీల వాంగ్మూలాలు నమోదు**
**జితేందర్, అనిల్‌కుమార్‌ల స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన సిట్**
**% మరో ఇద్దరు కాంగ్రెస్ నాయకుల వాంగ్మూలాలు కూడా%**




సత్యమేవ జయతే -హైదరాబాద్‌రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో రోజురోజుకూ కీలకమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాష్ట్ర డీజీపీ జితేందర్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) అదనపు డీజీ అనిల్ కుమార్‌ల వాంగ్మూలాలను ఈ కేసుకు సంబంధించి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) అధికారులు నమోదు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా జితేందర్, రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అనిల్ కుమార్‌లు బాధ్యతలను నిర్వహించారు. ఆ సమయంలో సంఘవిద్రోహ శక్తులు, నిషేధిత మావోయిస్టుల ఫోన్‌ట్యాపింగ్‌ను జరిపే ప్రక్రియను పర్యవేక్షించే రివ్యూ కమిటీలో జితేందర్, అనిల్ కుమార్‌లు కూడా సభ్యులుగా ఉన్నారు. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున మావోయిస్టుయేతర ప్రముఖులకు సంబంధించి ఫోన్‌ట్యాపింగ్ జరిపినట్టు తాజా దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో రివ్యూ కమిటీ సభ్యులుగా ఉన్న జితేందర్, అనిల్ కుమార్‌ల దృష్టికి ఈ విషయం వచ్చిందా? అప్పటి ఎస్ఐబీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు తాను నిర్వహించిన ఫోన్‌ట్యాపింగ్‌లకు సంబంధించిన సమాచారాన్ని తన పైఅధికారుల దృష్టికి తీసుకొచ్చారా.. లేదా.. మొదలైన కోణాల్లో సిట్ అధికారులు వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్టు తెలిసింది. అయితే, దాదాపు 600కు పైగా ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీకి సమర్పించి, ఇవన్నీ కూడా మావోయిస్టులు, మావోయిస్టు సానుభూతిపరులకు సంబంధించినవి గా అప్పటి ఎస్ఐబీ అధికారులు సమాచారమిచ్చినట్టు సిట్ దృష్టికి వచ్చిందని తెలిసింది. ఈ సందర్భంగా జితేందర్, అనిల్ కుమార్‌ల నుంచి కీలకమైన సమాచారాన్ని సిట్ అధికారులు వాంగ్మూలంగా సేకరించారని తెలుస్తోంది.

బీఆర్ఎస్ హయాంలో డీజీపీగా పని చేసిన సీనియర్ ఐపీఎస్ మహేందర్‌రెడ్డి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉంటే, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జైపాల్‌తో పాటు మరో నాయకుడు సైదులు బుధవారం సిట్ కార్యాలయానికి వచ్చి తమ ఫోన్లు కూడా ట్యాపింగ్ జరిగినట్టు వాంగ్మూలమిచ్చారు. కాగా, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావులు సిట్ ఎదుట వాంగ్మూలాన్ని ఇవ్వటానికి రాలేదని అధికార వర్గాలు తెలిపాయి. తర్వాత వస్తారేమోనని అధికారులు అభిప్రాయపడ్డారు.

**రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి**
**రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు**
**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన**
**ఆదిరామకృష్ణ**
**మండల యువజన విభాగం అధ్యక్షులు**
**బి ఆర్ ఎస్ జిన్నారం మండలం**





సంగారెడ్డి జిల్లా సత్యమే జయతి న్యూస్ జూన్ 19 పత్రికా ప్రతినిధి: పోతరాజు బిక్షపతితెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిన పటాన్ చెరువు నియోజకవర్గ రైతులకు నిధులు విడుదల చేయకపోవడంతో టిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రాళ్లకత్వ గ్రామంలో వ్యవసాయ పొలాలలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది, అనంతరం బి ఆర్ ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఆది రామకృష్ణ మాట్లాడుతూ నేటి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయకపోతే రైతన్ననికి చిన్న సన్న కారు రైతులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది, వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులను ఆదుకోవాల్సినటువంటి ప్రభుత్వాలే రైతు భరోసా నిధులను నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని, రైతులకు వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు పెద్ద ఎత్తున చేస్తామని రానున్న స్థానిక ఎలక్షన్లో రైతులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని డిమాండ్ చేయడం జరిగింది, కార్యక్రమంలో ఆది రామకృష్ణ జిన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పొట్ట కృష్ణ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు రైతులు కుమార్ యాదవ్ రాయినిశ్రీనివాస్ నీరుడబాలేష్ ఒగ్గుశ్రీనివాస్ ఏంబరినర్సింగరావు జింక రాహుల్ జింక గణేష్ కొల్చారంకుమార్ ప్రసాద్ ప్రవీణ్ శ్రీధర తదితరులు పాల్గొన్నారు.

## ఎంచిన పచ్చ బస్పాసలను తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

సత్యమే జయతి శంకర్పల్లి జూన్ 20 నాడు వివిధ కళాశాల విద్యార్థులు విద్యార్థులు పెంచిన బసవత్ చార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగ్గించాలని వివిధ సంఘాల సంఘాల విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు శంకర్పల్లి లో ఉన్న అన్ని కళాశాల విద్యార్థులు తీవ్ర నిరాశకు గురయ్యారు కావున పెంచిన చార్జీలలో తక్షణం ఉపసంభరించకపోతే కళాశాలలు మూసివేస్తామని హెచ్చరించారు

# నేతన్నకు రుణ విముక్తి ఎప్పుడో..





నేతన్నకు రుణ విముక్తి ఎప్పుడో..
- అమలుకు నోచుకోని చేనేత రుణమాఫీ
- గతేడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన
- మూడు నెలల క్రితమే నిధులు మంజూరు
- ఇప్పటి దాకా చిల్లిగవ్వ మాఫీ చేయని సర్కారు
- కమిటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన
- తాజాగా మార్గదర్శకాలతో ఇంకింత జాప్యం
- రాజీవ్ యువ వికాసానికీ నేతన్నలు దూరం..!

సత్యమేవ జయతే - యదాద్రి భువనగిరి

యదాద్రి భువనగిరి : రాష్ట్రంలో నేతన్నలకు రుణమాఫీ ఒకడుగు ముం దుకు..రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా మారిం ది. ఇగో మాఫీ చేస్తం.. అగో చేస్తం.. అని ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప ఆచరణలో మాత్రం సాధ్యం కావడంలేదు. మాఫీ కోసం నిధులు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా చిల్లి గవ్వ కూడా మాఫీ చేయలేదు. పైగా మార్గదర్శకాల పేరుతో ఇంకింత జాప్యం చేస్తున్నండటంతో నేతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చేనేత కార్మికులు మగ్గాలు ఏర్పాటుకు, ఉత్పత్తికి ముడి సామగ్రి కొనుగోలు చేయడానికి రుణాలు తీసుకుంటారు. ఇందులో ఎక్కువ భాగం కోఆపరేటివ్ సొసైటీలు, బ్యాంకుల ద్వారా పొందుతారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6వేల మంది వరకు రుణాలు తీసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఇందులో ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లాలోనే సుమారు 3వేల మంది వరకు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.మార్చిలోనే నిధులు మంజూరైనా..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేనేత రుణాలు మాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. అయితే గతేడాది సెప్టెంబర్ 9న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభోత్సవం సం దర్భంగా రుణమాఫీపై పలు చేనేత కార్మిక సం ఘాలు సీఎం రేవంత్ రెడ్డి ద్రుష్టికి తీసుకెళ్లగా.. వెంటనే మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ తర్వాత కొంత కాలం పాటు స్తబ్ధుగా ఉన్నారు. ఆ తర్వాత జిల్లాల నుంచి రుణమాఫీ వివరాలన తెప్పించుకున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది మార్చి 9న నిధులు మంజూరు చేస్తూ చేనేత, జౌళి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిధులు మంజూరై మూడు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

- మార్గదర్శకాల పేరుతో ఇంకింత జాప్యం..

చేనేత రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. దీన్ని అనుసరించి లబ్ధిదారుల జాబితాను తయారు చేయనున్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో జిల్లా కమిటీ ఉంటుంది. ఇక్కడ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాను తయారు చేస్తారు. ఈ కమిటీ ఆమోదం తర్వాత చేనేత శాఖ డైరెక్టర్ అధ్యక్షతన ఉండే రాష్ట్ర స్థాయి కమిటీకి ప్రతిపాదనలు పంపిస్తారు. రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదించిన తర్వాత రుణమాఫీ చేస్తారు. అయితే ఈ ప్రక్రియ జరగడానికి సుమారుగా రెండు నెలల వరకు సమయం పట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. రైతు రుణమాఫీకి లేని మార్గదర్శకాలు నేతన్న రుణమాఫీకి ఎందుకని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. కాగా గైడ్‌లైన్స్ పేరుతో పెద్ద సంఖ్యలో అనర్హులుగా పరిగిణించాలని ప్రభుత్వం భావిస్తున్నదనే ప్రచారం జరుగుతున్నది.

- రాజీవ్ యువ వికాసానికి దూరం..!

రుణాలు మాఫీ కాకపోవడంతో నేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాతవి క్లియర్ కాకపోవడంతో బ్యాంకుల్లో కొత్త రుణాలు అందక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇక సర్కారు తీరుతో రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా రుణాలు పొందడానికి నేతన్నలు దూరం అయ్యే పరిస్థితి దాపురించింది. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా కచ్చితంగా దరఖాస్తుదారుడితోపాటు ఇంట్లోని కుటుంబ సభ్యుల రుణాలు, ఎన్‌పీఏను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఇప్పుడు మాఫీ పూర్తి కాకపోవడంతో నేతన్నల కుటుంబ సభ్యులు పథకానికి అనర్హులుగా మారిపోతున్నారు. ప్రభుత్వం స్పందించి త్వరగా రుణాలు ఇవ్వాలని నేతన్న కోరుతున్నారు.

- రైతులకు లేని గైడ్‌లైన్స్ నేతన్నలకు ఎందుకు..?

చేనేత రుణానికి సంబంధించి డబ్బులు చెల్లించాలని, సిబిల్ స్కోర్ తగ్గుతుందని బ్యాంకోళ్లు ఫోన్లు చేసి ఒత్తిడి పెంచుతున్నారు. లక్ష రూపాయాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ నేటికి అమలుకు నోచుకోవడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలను చిన్నచూపు చూస్తున్నది. రైతు రుణమాఫీ మాదిరిగానే నేతన్నలకు కూడా వర్తింపజేయాలి. రైతులకు లేని మార్గదర్శకాలు.. నేత కార్మికులకు ఎందుకు..?

2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు తీసుకున్న వారే అర్హులుగా గుర్తిస్తారు. ఎంత రుణం తీసుకున్నా రూ. లక్ష మాత్రమే మాఫీ అవుతుంది. రూ. లక్షకు మించి ఉంటే.. పై డబ్బులు చెల్లిస్తే రూ. లక్ష రుణం మాఫీ అవుతుంది. బ్యాం కుల ఒత్తిడి మేరకు కొందరు బయట అప్పు లు చేసి రుణాలు చెల్లించారు. ఇలా లోన్ క్లోజ్ చేసుకున్న వారికి కూడా స్కీం వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

# కాలె ముందరి కాళ్లకు.. కాంగ్రెస్ బంధనాలు

**- ఎనికెపల్లి గోశాల రైతుల సమస్యలపై చేతులెత్తేసిన ఎమ్మెల్యే యాదయ్య**
**- సీఎంతో మాట్లాడి న్యాయం చేస్తానంటూ ఇన్నాళ్లు రైతులకు బుజ్జగింపు**
**- నా వల్ల కాదు.. బీఆర్ఎస్ వాళ్లనే కలవండంటూ తేల్చిచెప్పిన కాలె**
**- తాతల నుంచి వచ్చిన భూముల్ని సర్కారు గుంజుకోవడంపై రైతుల ఆగ్రహం**
**- నేటి నుంచి ఆందోళనలకు సిద్ధమవుతున్న ఎనికెపల్లి రైతాంగం**



సత్యమేవ జయతే - చేవెళ్ళ చేవెళ్ళ : కాలె యాదయ్య%ొ% చేవెళ్ల ఎమ్మెల్యే! తనకు ఓట్లేసిన రైతులకు కష్టం వస్తే ఆదుకోవాల్సిన ప్రజాప్రతినిధి. అంతకుమించి%ొ% దశాబ్దాలుగా తమ ఆస్తులుగా భావించి ఆ భూములను నమ్ముకొని బతుకుతున్న ఎనికెపల్లి రైతుల్ని ప్రభుత్వం రోడ్డున పడేస్తే వారి పక్షాన నిలబడాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న నాయకుడు. అందుకే ఆయన తమ గోడును తీరుస్తారని రైతులు నమ్మారు. అధికారులు వచ్చి బలవంతంగా భూముల్ని గుంజుకుంటున్నా ఆశగా కాలె యాదయ్య వైపు చూశారు.

మీకు నేనున్నా.. అంటూ నెలల తరబడి వారిని బుజ్జగించిన ఆయన చివరకు చేతులెత్తేశారు. వందలాది మంది నిరుపేద రైతు కుటుంబాలను వీధినపడేశారు. పైగా 'నేనేం చేయలేను%ొ% మీరు బీఆర్ఎస్ వాళ్లను కలవండి' అని పరోక్షంగా హితవు పలికారు. దీంతో ఇన్నాళ్లూ ఎమ్మెల్యే దగ్గర తమకేదో న్యాయం దొరుకుతుందని ఆశించినరైతాంగానికి భంగపాటే ఎదురైంది. దిక్కుతోచని స్థితిలో ఒకవైపు న్యాయ పోరాటం చేస్తూనే మరోవైపు సర్కారు కర్కశత్వంపై ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

## కొత్రేపల్లి కొంపల్లి అత్వెల్లి లో భూభారతి సదస్సు.. ఆకస్మిక తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్





.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో మరియు మండలం లో భూభారతిలోని భూ సమస్యలు అవకతవకలూ గాని మార్పులు, చేర్పులు, గాని ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ అన్నారు. గురువారం వికారాబాద్ మండల కేంద్రంలో కొత్రేపల్లి కొంపల్లి అత్వెల్లి భూభారతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల యొక్క భూ సమస్యలతో సంవత్సరాల తరబడి సతమతమవుతున్న రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు.గురువారం వికారాబాద్ మండల పరిధిలో కొత్రేపల్లి కొంపల్లి అత్వెల్లి లో భారీగా దరఖాస్తు లు వచ్చాయి. భూ భారతి రెవెన్యూ సదస్సులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ధరణి చట్టం ద్వారా అసలైన పేద రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులలో రైతుల సమస్యలకు సంబంధించిన ఆర్జీలను సమర్పించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి. రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ సంజయ్ పంచాయతి కార్యదర్శి పూర్ణిమ సిబ్బంది కృష్ణ ప్రవీణ్ సంజయ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపి గా గెలిచినా అరు నెలలుకే శ్రీమతి డీకే అరుణ ఏనో అభివృద్ధి పనులు

సత్యమేవ జయతే - బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా.



బాలానగర్ మండలంలోని సూరారం గ్రామంలోఎంపి గా గెలిచిన ఆరునెలలకే శ్రీమతి డీకే అరుణ గారు అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగింది. కొందరు పనిగట్టుకొని పనులు చేయడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారు వీ గార్డ్ బ్యాటరీ కంపెనీ తో మాట్లాడి 30 లక్షలు శాంక్షన్ చేయించడం జరిగింది మరియు సూరారం గ్రామానికి %చీ=జు+ూ% పనుల ద్వారా 34లక్షల %జజ% రోడ్లు,ఎంపీ నిధుల ద్వారా 5 లక్షల సీసీ రోడ్డు పూర్తి చేయడం జరిగింది. ఎంపీ నిధుల నుండి ఐదు లక్షల విలువ చేసే ఐమాక్స్ ప్లాడ్ లైట్స్ పనులు పూర్తి చేయడం జరిగింది. ఎంపీ గారు సీసీ రోడ్ల భూమి పూజకు సూరారం వచ్చినప్పుడు స్థానిక స్కూల్ ను, అంగనివాడి ని సందర్శించడం జరిగింది. అక్కడ గత పాలకులు సూరారం గ్రామానికి పట్టించుకున్న దాఖలాలే లేవు మరియు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కూడా పనిచేసిన దాకలాలు ఏమీ లేవు రానున్న రోజుల్లో మ%ఖు%ఎంపీ గారు సూరారం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.చేసిన పనులు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది కానీ ఎవరో దుష్ప్రచారం చేస్తున్నారు విషయాలు తెలవకుండ

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ కి విజ్ఞప్తి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

సత్యమేవ జయతే- న్యూఢిల్లీ హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-%××% అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు.

 ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్ గారితో వారి నివాసంలో సమావేశమయ్యారు. రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో ఫేజ్-%××% సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.

 పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.



 ఈ సమావేశంలో నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఎంపీలు డాక్టర్ మల్లు రవి గారు, రఘువీర్ రెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి గారు, హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి గారు, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గారు పాల్గొన్నారు.

%ళి8:14గ్రావీ, 6/19/2025ర ం91 99594 79375: జుఅం

# ఘనంగా వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.

వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ అధినాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ. రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ గారు పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ రాజశేఖర్ రెడ్డి రంగా రాజ్ పీలారం మల్లేష్ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..

వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ పట్టణం మరియు మండలానికి సంబంధించిన 613 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం . ఇల్లు లేని నిరుపేదలకు మా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే మా యొక్క ఉద్దేశమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ప్రజల కోసం ఆలోచన చేస్తున్నాడని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అడషనల్ కలెక్టర్ సుధీర్ వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ శ్రీనివాస్ ముదిరాజ్ వెంకట్ రెడ్డి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికి అందాలి

## పూడూర్ మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ..

ఎ స్ స్ .



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..పూడూర్ మండల ఇంచార్జి కిష్టయ్య మాదిగ..ఆధ్వర్యంలో గట్టుపల్లి గ్రామం లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో ఇంచార్జి మాట్లాడుతూ జూలై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలని సూచించారు... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాట%శీ%లో అలుపెరుగని పోరాటం చేసి ఎందరో అమరవీరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి జాతి కోసం నిలిచారని అలాగే ఎన్నో సామాజిక అంశాలపై ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిందని తెలిపారు....
ఈ కార్యక్రమం లో యశ్వంత్ మాదిగ అక్షయ్ మాదిగ ప్రభుదాస్ మాదిగ వెంకటేష్ మాదిగ భాస్కర్ మాదిగ రామప్ప మాదిగ రాజు మాదిగ రవి మాదిగ శేఖర్ మాదిగ జీవన్ మాదిగ యాదయ్య మాదిగ అంజయ్య మాదిగ వెంకటేష్ మాదిగ జనార్ధన్ మాదిగ రవి మాదిగ పాల్గొన్నారు

రకంచర్ల గ్రామం లో మాదిగ యువత లో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కిష్టయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామం లో ఎం ఆర్ పి ఎస్ జెండా ఎగురాలి అని వారికి సూచిండడం జరిగింది ఈ కార్యక్రమం లో సామాజిక అంశాలపై గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారు ఆరోగ్యశ్రీ పెన్షన్ వితంతు వికలాంగు బియ్యం కోట వంటి అంశాలు ఎమ్మార్పీఎస్ సాధించడం జరిగింది ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మించి అందరూ కూడా జులై 7 తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కిష్టయ్య మాదిగ తెలిపారు ఈ కార్యక్రమంలో విశాల్ మాదిగ లింగం మాదిగ శ్రీశైలం మాదిగ చింటు మాదిగ వెంకటేష్ మాదిగ సతీష్ మాదిగ అనిల్ మాదిగ మహేష్ మాదిగ రాజు మాదిగ శీను మాదిగ రామచంద్రయ్య మాదిగ ప్రవీణ్ మాదిగ దేవయ్య మాణిక్యం మాదిగ శేఖర్ మాదిగ శ్రీనివాస్ మాదిగ కృష్ణ మాదిగ వెంకటేష్ మాదిగ పాల్గొన్నారు

# మొక్కు నెరవేర్చిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి %-% 1000 కొబ్బరికాయలు ఆంజనేయ స్వామికి సమర్పణ

**శ్రీహరి మంత్రి అయితే 1000 కొబ్బరికాయలు కొడతా అన్న మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**మిత్రుడికి మంత్రి పదవి రావడంతో అనిరుధ్ రెడ్డి మొక్కు తీర్చిన విశిష్ట ఘట్టం**

సత్యమేవ జయతే - మక్తల్ నియోజకవర్గ, నారాయణపేట జిల్లా

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిచిన రెడ్డి సేవాసమితి ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిర్ఘ్ రెడ్డి గారు మాట్లాడుతూ %-% “శ్రీ వాకిటి శ్రీహరి గారికి మంత్రి పదవి వస్తే 1000 కొబ్బరికాయలు కొడతా” అని గతంలో మొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ కోరిక నెరవేరిన సందర్భంగా, ఎమ్మెల్యే గారు మక్తల్ కేంద్రంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించి, స్వామివారికి 1000 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ చర్య ఆయన యొక్క ఆధ్యాత్మిక విశ్వాసానికి, మాట మీద నిలబడే నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

జనసమక్షంలో చెల్లించిన మొక్కు ప్రజల్





# తెలంగాణకు అన్యాయం.. జరగనివ్వం బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్..!!




సత్యమేవ జయతే -హైదరాబాద్ ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై ఆల్ పార్టీ మీటింగ్ లో చర్చించిన అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు తెలిపారు. బుధవారం ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్ తరువాత సెక్రటేరియెట్ లో మీడియా పాయింట్ దగ్గర ఎంపీలు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయం చేసే ఏ అంశాన్ని కూడా తాము ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో తెలంగాణకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటి? ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి? ప్రాజెక్టును ఆపేలా కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలి? తదితర కీలక అంశాలు మీటింగ్ లో చర్చకు వచ్చాయన్నారు. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మేం పాల్గొన్నామని డీకే అరుణ వెల్లడించారు. బనకచర్ల నిర్మాణం వల్ల తెలంగాణకు జరిగే అన్యాయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గోదావరి నదిలో తెలంగాణ వాటా నీటి కేటాయింపుల్లో ఎంత మేర వాడుకున్నాము? గోదావరి నదిపై పూర్తి కావాల్సిన ప్రాజెక్టులెన్ని? ఎందుకు వాటిని పూర్తి చేయలేకపోయారు? ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయి అనుమతులు తెచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తనవంతు ప్రయత్నం ఎందుకు చేయలేదు? అనే విషయాలపై తాము వివరాలు అడిగామని ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు తెలిపారు. బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలిస్తుందని ఎంపీలు వెల్లడించారు.

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది. 'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది. తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను. అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను. అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను. ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు. నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు. కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు. ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు. "తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు. ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి.. 'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నాలరామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్కోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే

# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుడు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను. ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్లు కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!



"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అంుు నాక జీత గాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కదుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తింుుు!"


అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.


ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది. అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది. వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మీ టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.

# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి - హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత - పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యాపర్ థ్కెరాయిడిజం అన్ని రకాల హైపర్ థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యాపోథ్కెరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హాషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.





# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.




# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# వర్షాకాలంలో మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. వర్షాకాలంలో వేడివేడిగా మొక్కజొన్నను (%ుమఖశ్రీస్త్రుఎ ాఖుఎని%) ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. కార్న్‌ను ఉడకబెట్టి లేదా మంటపై వేడి చేసి తినడం ఈ సీజన్‌లో అన్ని చోట్లా చూస్తుంటాం. %వర్షాకాలంలో ఎంతో టేస్టీగా ఉండటమే కాదు మొక్కజొన్నలో అత్యవసర పోషకాలు మెండుగా ఉన్నాయన్నది నిపుణుల మాట. వర్షాకాలంలోనే పండించే మొక్కజొన్న స్థానికంగా లభ్యమవడం ఈ సీజన్‌లో శరీరాన్ని వేడిగా ఉంచడంలో కూడా తోడ్పడుతుంది. మొక్కజొన్నను ప్రిపేర్ చేయడం కూడా ఎంతో ఈజీ. ఈ టేస్టీ డిష్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ, మెగ్నీషియం వంటి అత్యవసర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉండటంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే కార్న్ అన్నింటికంటే మెరుగైన స్నాక్‌గా ఈ సీజన్‌లో ఎంపిక చేసుకోవచ్చు.




# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.

# ఉత్తమ ఇల్లాలు



**మణిభద్ర అగ్రహారంలో ఉండే దేవశర్మకు మతి చలించింది. 'అంతా విచిత్రమే' అని గొణుక్కుంటూ దేశాటన చేస్తుండేవాడు. అతనికి'అంతా దైవాధీనం', 'ఎవరికెవరూ లేరు' అని గొణుక్కునే మరో ఇద్దరు పిచ్చివాళ్లు తోడయ్యారు. దైవాధీనానికి అనుకోకుండా రాకుమారి మాలతితో పెళ్లయింది. ఆ తరువాత అడవిలో ఒక మర్రిచెట్టు వద్దనుంచి మాలతిని రక్షించారు వాళ్లు ముగ్గురూ."నాన్నా! ఎందుకలా చేశారు? దైవ సపర్య చేయాలని చెప్పి.. నన్ను అర్ధరాత్రివేళ చీకట్లో తీసుకువెళ్లింది అందుకా?! ఆవేళ జరిగింది పూజ కాదా?! నా పెళ్లా?! ఇలాంటి పరువు తక్కువ పని ఎందుకు చేశారు?!" తీవ్రంగా ప్రశ్నించింది మాలతి.సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు మందపాలుడు. కూతురు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తల్లి ఇలా చెప్పుకొచ్చింది.**

"నీ చిన్నతనంలో మన రాజ్యానికి విదేశాలనుంచి గొప్ప జ్యోతిషుడు వచ్చాడు. మీ నాన్నగారు నీ జాతకాన్ని ఆయనకు చూపించారు. ఆయన మనకు తెలియని భాషలో ఏదో రాసి ఇచ్చారు. అప్పుడు మీ నాన్నగారు ఆ భాష తెలిసిన ఒక పండితుణ్ని రప్పించి.. అందులో ఏముందో చదివించారు. అందులో నీ మొదటి భర్త పెళ్లినాడే మరణిస్తాడని, నీకు రెండోపెళ్లి తప్పదని రాసి ఉన్నది. నీకు వైధవ్యదోషం తప్పించేందుకే మీ నాన్నగారు ఆ పిచ్చివాడికిచ్చి నీకు మొదటి పెళ్లి జరిపించారు" అని చెప్పింది.ఇంతలోనే ఏమనిపించిందో ఏమో కానీ మహారాజు వైపు తిరిగి.."ఇప్పుడు జరిగింది చూస్తుంటే అంతా తారుమారుగా ఉంది. పోనీ మరోసారి ఆయనేం రాశారో చదివించకూడదా ప్రభూ!" అన్నది మహారాణి."నిజమే!" అంటూ మందపాలుడు అప్పటికప్పుడు ఆ భాష తెలిసిన మరో పండితుని కోసం కబురు చేశాడు.ఆ పండితుడు వచ్చి జాతక ఫలితాన్ని చదివాడు.

"ఇంతకుముందు చదివిన వారెవరో కానీ కొంచెం తికమక పడ్డట్లుగా ఉన్నారు మహారాజా! యువరాణిగారి భర్త చక్రవర్తి అవుతాడని ఇందులో రాసి ఉంది. రెండోసారి పెళ్లాడాలని ప్రయత్నించినవాడు వెనువెంటనే చస్తాడట" అన్నాడాయన."ఇది కూడా తప్పే! మొదటిసారి పెళ్లాడింది ఈ పిచ్చివాణ్ని. వీడు చక్రవర్తి అవుతాడా?!" విసుగ్గా అన్నాడు మందపాలుడు.

"చక్రవర్తి కాకపోయినా, వెర్రివాడయినా నా భర్తను నేను విడిచిపెట్టలేను. రెండోసారి మీరు జరిపింది నిజమైన పెళ్లి కాదు. నాన్నా! దయచేసి చెప్పండి.. ఈ ముగ్గురిలో నా భర్త ఎవరు?" దీనంగా అడిగింది మాలతి.మందపాలుడు అయోమయంగా ముఖం పెట్టాడు."అమ్మాయీ! ఆవేళ చీకటిలో నేను ముఖం సరిగా చూడలేదు. వాళ్లలో నిన్ను పెళ్లాడింది ఎవరో పోల్చుకోలేను. అయినా పిచ్చివాణ్ని వరించి నువ్వేం సుఖపడతావమ్మా?! హాయిగా మరో పెళ్లి చేసుకో. లేదంటే నువ్వు మాకు బరువు కాదు" అన్నాడు వేదనగా."వద్దు నాన్నగారూ! నేను నా భర్త ఎవరో తెలుసుకోవాలి. ఆయననే సేవించి నా జన్మ చరితార్థం చేసుకోవాలి".. దృఢంగా చెప్పింది మాలతి.ఆ తరువాత 'అంతా విచిత్రం, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అని ఎప్పుడూ పలికే ఆ పిచ్చివాళ్లు ముగ్గురినీ కోటలో ప్రవేశపెట్టారు. ఎందరో రాజవైద్యులు వారి పిచ్చి కుదర్చాలని ప్రయత్నిస్తున్నారు. రాకుమారిగా భోగాలు అనుభవించాల్సిన మాలతి, నారచీరలు ధరించి విరాగిణిలా మారి.. వాళ్లను సేవిస్తుండేది.కొంతకాలం బాగానే గడిచింది. ఒకరోజు తెల్లవారేసరికి ఆ ముగ్గురూ కోటలోనుంచి మాయమయ్యారు. విరాగిణిగా మారిన మాలతి కూడా ఎవరికీ తెలియకుండా వాళ్లను వెతుక్కుంటూ బయలుదేరింది.అనేక గ్రామాల్లో సంచరించి, ఎన్నో కష్టాలు భరించిన తరువాత.. ఆమె కృషి ఫలించింది. ఒక గ్రామంలో వాళ్లు ముగ్గురినీ ఆమె కనుక్కున్నది. మళ్లీ వాళ్లకు సేవలు చేయడంలో నిమగ్నమైంది. ఆ గ్రామంలోని ప్రజలే ఆ ముగ్గురికీ ఆహారం సమకూర్చి పెడుతుండేవారు.

అలా ఉండగా ఒకసారి ఆ గ్రామానికి.. దేశాటనలో ఉన్న భట్టి విక్రమార్కులు వచ్చారు. ఆ పిచ్చివాళ్లను, మాలతిని చూసి.. అసలు సంగతేమిటో తెలుసుకోవడానికి వాకబు చేయసాగారు.

"అమ్మాయీ! నిన్ను చూస్తుంటే గొప్పింటి బిడ్డలా ఉన్నావు. నీకింత కష్టం ఎందుకు వచ్చింది?! వీరు విక్రమార్క మహారాజులవారు వీరితో చెప్పుకో అమ్మా!" అన్నాడు భట్టి.

విక్రమార్కునికి మరోసారి నమస్కారం చేసి..

"మహాప్రభూ! నేను నా కష్టాన్ని ఎవరితోనూ చెప్పాలని అనుకోలేదు. కానీ, మీరు నా తండ్రిలాంటి వారు. మీతో చెప్పకుండా ఉండటం మంచిది కాదు కనుక, చెబుతున్నాను" అంటూ మాలతి తన కథనంతా వివరంగా చెప్పింది. పూర్తయిన తరువాత..

"ప్రభూ! వీళ్లు ముగ్గురిలో నా భర్త ఎవరో మీరే నిరూపించి చెప్పాలి" అని కోరింది.

"అమ్మాయీ! నీ కష్టాన్ని తొలగించకుండా మేం ఉజ్జయినికి తిరిగి పోయేది లేదు" అని విక్రమార్కుడు అభయమిచ్చాడు.

## ఆ ముగ్గురినీ తేరిపార చూసి..

"ప్రభూ! వీళ్లను చూస్తే కులీనుల్లా ఉన్నారు. సామాన్యులు మాత్రం కాదు. ముఖ్యంగా దైవాధీనాన్ని ఎక్కడో చూసినట్లుంది. కానీ, ఎందుకు వీళ్లిలా పిచ్చివాళ్లుగా మారారో తెలుసుకుంటే తప్ప ఈ చిక్కుముడి విడిపోదు" అన్నాడు భట్టి."పోనీ ఒక్కసారి వాళ్లనే పలకరించి చూడకూడదా?!" అన్నాడు చిరునవ్వు చిందిస్తూ విక్రమార్కుడు.

భట్టి వాళ్లతో మాట్లాడాలని ప్రయత్నించాడు. కానీ, వాళ్లు ముగ్గురూ అదే పాత పాట పాడారు. 'అంతా విచిత్రమే, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అన్న మూడు మాటలూ తప్ప మరో మాట లేదు.

"ఈ మాటలకు ఏదో అర్థం ఉండకపోదు. పిచ్చి పట్టేంతగా వీళ్ల మనసులు చెదిరిపోయిన తరువాతే ఈ మాటలు పుట్టి ఉంటాయి. అవేమిటో కనుక్కోవాలి" అన్నాడు భట్టి.

విక్రమార్కుడు తల ఊపాడు. అప్పటినుంచి ఆ ముగ్గురూ ఎక్కడికి వెళ్తే అక్కడికి మాలతితో పాటుగా భట్టి విక్రమార్కులు కూడా అనుసరిస్తూ వెళ్లసాగారు. కొంతకాలానికి వారంతా జయంతమనే పట్టణానికి చేరుకున్నారు.

అక్కడికి చేరిన రెండోరోజునే రాజవీధిలో పెద్ద కోలాహలం బయల్దేరింది. పట్టణాన్నేలే బలవర్ధన రాజుకు సంతానం లేదు. అందువల్ల ఆయన తన వారసుణ్ని ఎంపిక చేయడానికి గానూ.. పట్టపుటేనుగుకు బంగారు కలశాన్ని, పూలదండను ఇచ్చి పంపాడు. ఆ ఏనుగు కలశంలోని నీటిని ఎవరిపై అభిషేకించి, పూలదండ వేస్తుందో.. వాళ్లే ఆ రాజ్యానికి తదుపరి రాజు అవుతాడు.

ఏనుగు ఎన్నిక చేయబోతున్నదనే సరికి పట్టణంలో ఉండే కొందరు పౌరులకు ఆశ పుట్టింది. ఆ ఏనుగును మాయచేసి దండ వేయించుకోవాలని ప్రయత్నించ సాగారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఏనుగు వారినెవరినీ ఎన్నిక చేయలేదు. సరాసరి దైవాధీనం వద్దకు పోయింది. అతడి శిరస్సుపై కలశ జలాన్ని పోసి, మెడలో మాల వేసింది. రాజభటులు వచ్చి, అంబారీ ఎక్కమని ప్రార్థించారు. కానీ, అతడు వాళ్ల మాటలేమీ పట్టించుకోలేదు. ఎప్పటిలాగానే 'అంతా దైవాధీనం' అంటూ కూర్చున్నాడు.

సంగతి తెలిసి, బలవర్ధనుడు హతాశుడయ్యాడు.

"మరోసారి ఏనుగును సిద్ధం చేయండి. మరొకరిని ఎంపిక చేస్తుందేమో చూద్దాం" అని ఆజ్ఞాపించాడు.

కానీ, భటులు తెచ్చిన వర్తమానాన్ని విన్న తరువాత అప్పటివరకు కొలువులోనే ఉన్న విజయవర్ధనుడు అనే వ్యక్తి పైకి లేచాడు.

"ఆయన ఎక్కడున్నాడో నాకు చూపించండి" అంటూ దారి తీశాడు.

దూరం నుంచే చేతులు జోడించి.. "భూపాలదేవ చక్రవర్తీ జయము జయము!" అని దైవాధీనాన్ని పిలిచాడు.

అతనిలో మాత్రం ఏ కదలికా లేదు.

అప్పుడు విజయవర్ధనుడు ఒక పద్యం చదివాడు. ఆ పద్యానికి అర్థం ఏమిటంటే..

"ఓ భూపాలదేవ చక్రవర్తీ! ఆడవారిలో చెడ్డగుణాలను ఏకరవు పెట్టడం గొప్పతనం అనిపించుకోదు. ఉత్తములైన స్త్రీలవల్లే ఈ లోకంలో ధర్మం పాలించబడుతున్నది. ఇక్కడ బంధాలు %--% బాంధవ్యాలు అన్నీ దైవాధీనమే! కానీ, నిజానికి ఎవరికి ఎవరూ లేరు. సముద్రంలో కెరటాల్లా సంసారంలో కూడా కష్టసుఖాలు కలుగుతుంటాయి. వీటన్నిటినీ చూస్తూ కర్మగతిని అనుసరించి పోవడమే తప్ప.. ఒక్క నిట్టూర్పు విడిచి వైరాగ్యాన్ని తెచ్చుకునేందుకు కూడా మానవునికి స్వాతంత్ర్యం లేదు. ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రజలను చక్కగా పాలించి, కీర్తి గడించు"

.. ఈ పద్యం విజయవర్ధనుని నోటివెంట వస్తూనే దైవాధీనానికి పిచ్చి కుదిరిపోయింది. వెంటనే తన మంత్రిని చేరుకుని..

"విజయవర్ధనా! కుశలమా?" అని అడిగాడు.

దైవాధీనంతోపాటు దేవశర్మ, 'ఎవరికెవరూ లేరు' కూడా ఒకేసారి మామూలు వాళ్లయ్యారు.

జరుగుతున్నదంతా చూస్తూ మాలతి, భట్టి విక్రమార్కులు ఆశ్చర్యపోయారు. దూరాన నిల్చుని చూస్తున్న పౌరులకు కూడా ఏ విషయమూ సరిగా అర్థం కాలేదు.

## అప్పుడు విక్రమార్కుడు..

"భూపాలదేవా! మీ విజయవర్ధనుల వారు చదివిన పద్యంలో 'ఉత్తములైన స్త్రీలవల్లనే లోకంలో ధర్మం రక్షించబడుతున్నది' అని చెప్పారు. ఆ ఉత్తమ స్త్రీ ఇదిగో.. ఈమె పేరు మాలతి. మీ ఇల్లాలు" అన్నాడు.

మాలతి తన భర్తకు నమస్కారం చేసింది. భూపాల దేవుడు ఆమెను స్వీకరించాడు. ఆ తరువాత తాను పిచ్చివాడిగా ఎలా మారాడో స్వయంగా వివరించాడు.

"నేను రాజ్యానికి వచ్చిన చాలాకాలం తరువాత కూడా వివాహం చేసుకోలేదు. పిల్లల కోసమైనా పెళ్లి చేసుకోమని మా విజయవర్ధనుడు ఎప్పుడూ హెచ్చరించేవాడు. కానీ, నేనతని మాటలు లెక్క చేయలేదు. పైగా ఆడవాళ్లు దుష్టులనీ, వాళ్ల మనసులు ఎప్పుడెలా మారిపోతాయో చెప్పలేమని, వాళ్ల సాంగత్యంలో మగవాడు పూర్తిగా చెడిపోతాడని వాదించేవాణ్ని. నన్ను ఒప్పించడానికి విజయవర్ధనుడు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసేవాడు.

ఒకరోజున గొప్ప సిద్ధపురుషుణ్ని తీసుకువచ్చాడు. ఆయనతో కూడా చాలాసేపు వాదించాను. చివరికాయన..

'దైవాధీనమై నడిచే జగత్తులో పురుషప్రయత్నం నామమాత్రమే' అన్నాడు. ఇందాకా విజయవర్ధనుడు చదివిన పద్యాన్ని చదివి వెళ్లిపోయాడు. నేనాయన వట్టి వెర్రివాడని అనుకున్నాను.ఆ రాత్రి నేను నిద్రిస్తుండగా ఏదో ఒక మహాశక్తి నా చేయి పట్టుకుని లేపింది. నన్ను చాలాదూరం నడిపించింది. ఎంతసేపు నడిచానో నాకే తెలియదు. తెల్లవారి చూసేసరికి మానవ మాత్రులెవరూ ఒక్కరాత్రిలో నడవలేనంత దూరం వచ్చేశానని అర్థమైంది. దైవమంటూ ఒకటి ఉంటే ఆ వేళ నన్ను చేయిపట్టుకుని నడిపించిందే అయి ఉంటుందని అనిపించింది. అప్పటినుంచి అంతా దైవాధీనం అన్నమాటనే తలుచుకుంటూ ఉండిపోయాను" అని చెప్పాడు.

"మీరు మాయమైన తరువాత, ఆ సిద్ధపురుషుడే నాకు ఆ పద్యాన్ని చదివితే మీరు బాగవుతారని చెప్పాడు మహారాజా! దానివల్లనే మిమ్మల్ని, మన రాజ్యాన్ని కాపాడుకోగలిగాను" అన్నాడు విజయవర్ధనుడు.


ఆ తర్వాత దేవశర్మ తాను 'అంతా విచిత్రమే' అంటూ ఉండిపోవడానికి మూలమైన కథను వినిపించాడు. ఆ తరువాత వంతు.. 'ఎవరికెవరూ లేరు' అని పలికే వ్యక్తిది. ఆయన అసలుపేరు నవకుబేరుడు. గొప్ప వర్తకుడు. బహుకుటుంబీకుడు.

వార్ధక్యదశ సమీపిస్తున్నా కుటుంబం కోసమే డబ్బు కూడబెట్టేవాడు. బీదసాదలకు దానధర్మాలు చేసేవాడు కాదు. డబ్బు ఖర్చయిపోతుందని పుణ్యకార్యాలకు దూరంగా ఉండేవాడు. కాశీ రామేశ్వరాలు చూసిన పాపాన పోలేదు.

"భూపాలదేవునిలాగే నాకు కూడా ఒక సిద్ధపురుషుని వల్ల జ్ఞానోదయమైంది. ఏ కుటుంబం కోసమైతే నేను పిసినారిగా బతుకుతున్నానో.. ఆ కుటుంబంలో ఏ ఒక్కరికీ తమ ప్రాణాలకంటే నేను ఎక్కువ కాదని అర్థమయ్యేలా ఆయన చేశాడు. దాంతో అప్పటినుంచి 'ఎవరికెవరూ లేరు' అన్నమాటలనే తారకమంత్రంగా భావిస్తూ బతుకుతున్నాను" అని నవకుబేరుడు తన కథ వినిపించాడు.

మాలతి జాతకం నిజమైంది. చక్రవర్తి అయిన భూపాలదేవుడే ఆమెకు భర్తగా లభించాడు. అదనంగా లభించిన జయంతరాజ్యాన్ని భూపాలదేవుడు తన మిత్రులిద్దరికీ బహుమానంగా సమర్పించాడు. ఉత్తమురాలైన మరో స్త్రీని పెళ్లాడి దేవశర్మ రాజయ్యాడు. నవకుబేరుడు అతనికి మంత్రిగా స్థిరపడ్డాడు. ఉత్తములైన స్త్రీలవల్లనే ఈ లోకంలో ధర్మం ఇంకా నిలబడుతున్నదని సందేశమిచ్చి.. భట్టి విక్రమార్కులు ఉజ్జయినికి ప్రయాణమయ్యారు.

# చిన్న సైకిల్



చింటూ చిన్న సైకిల్ కావాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ వాళ్ల నాన్న చిన్న సైకిల్ కొనివ్వకపోగా చివాట్లు పెట్టేవారు.'చిన్నోడు అడుగుతున్నాడు. సైకిల్ కొనివ్వచ్చు కదా!' అని చింటూ వాళ్ళ అమ్మ అంటే.. 'వాడు ఇంకా చిన్నవాడే కదా! వాడికప్పుడే సైకిల్ ఎందుకూ..? నువ్వా వాడికి వంత పాడతావు' అని కసురుకునేవారు.'చిన్నప్పుడే కదండీ, చిన్న సైకిల్ తొక్కేది! పెద్దయితే పెద్ద సైకిలో, పెద్ద మోటార్ సైకిల్నో నడుపుతాడు' అని చింటూ వాళ్ళ అమ్మ అనేది.'ఆహా! నడుపుతాడు పెద్ద సైకిల్, పెద్ద మోటార్ సైకిల్' అని వెటకారంగా అనేవాడు చింటూ వాళ్ళ నాన్న.

ఆదివారం నాడు చింటూ ఇంట్లో ఉన్న పెద్ద సైకిల్ తీసుకుని, ఊరి పొలిమేరవైపు తోసుకొని వెళ్ళసాగాడు. అంతలోనే తోటి స్నేహితులు చిన్న సైకిల్ మీద 'రరు రరు' మంటూ దూసుకుని, చింటూని దాటుకొని, వెళ్ల సాగారు.చింటూ చిన్నబోయి పెడల్ మీద కాలు వేశాడు. అంతే సైకిల్ చైన్ ఊడిపోయింది! చింటూ ఎంత ప్రయత్నించినప్పటికీ, చైను పెట్టడం కుదరడం లేదు చింటూ చేతులకంతా నల్లగా ఆయిల్ మరకలు అంటుకున్నాయి.

ఇంతలో విజరు అనే కుర్రాడు వచ్చాడు చింటూని ఏమైందని అడిగి, సైకిల్ స్టాండ్ వేసి చిన్న కట్టెపుల్ల సహాయంతో చిటికెలో చైన్ పెట్టేశాడు. అప్పుడు చింటూకి వాళ్ళ నాన్న కారు డ్రైవర్ కావడం కారుకు స్వయంగా తనే టైర్లు మార్చుకోవడం, కారును రిపేరు చేసుకోవడం కళ్ళ ముందు కదలాడింది. నెమ్మదిగా పెద్ద సైకిల్ తోసుకొని, ఇంటికి వచ్చి, జాగ్రత్తగా సైకిల్ స్టాండ్ వేసి, శుభ్రంగా తుడవ సాగాడు.'చూశారా! చింటూ పెద్ద సైకిల్ ఎంత పందులాగా ఉంచుకుంటున్నాడో' అంది చింటూ వాళ్ళ అమ్మ. 'అవునవును' అని చిరునవ్వు నవ్వాడు చింటూ వాళ్ళనాన్న.'నాన్న గేర్ కేస్ అంటే ఏంటి?' అని ఆరాగా అడిగాడు చింటూ. వెంటనే వాళ్లనాన్న సైకిల్ దగ్గరకొచ్చి, గేర్ కేసును చూపించారు. 'మరి మడ్గర్ అంటే?' అని మళ్ళీ అడిగాడు చింటూ. తండ్రి చూపించారు. అలాగే సైకిల్లో అన్ని భాగాలను, వస్తువులను చింటూ వాళ్ళ నాన్నను అడిగి మరీ తెలుసుకున్నాడు. వాళ్ళ నాన్న కూడా విసుక్కోకుండా వివరంగా చెప్పారు.ఆ రోజు సంక్రాంతి పండుగ. పొద్దునే చింటూని వాళ్ళ నాన్న పిలిచి 'ఇదిగో' అంటూ కీ చైన్ ఇచ్చారు.

'దేనిది నాన్న!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు చింటూ. 'నీ చిన్న సైకిల్ది.' అన్నారు వాళ్ళ నాన్న.

'నిజమా!' అని చింటూ ఎగిరి గంతేశాడు. 'నిజమే చింటూ నీకు ఇప్పుడు సైకిల్ తొక్కడమే కాదు, సైకిల్ను శుభ్రంగా ఉంచుకోవడం, జాగ్రత్తగా వాడుకోవడం కూడా వచ్చింది. మనిషికి ఏదైనా గాయమైతే డాక్టర్ దగ్గరికి వెళ్లే లోపలే ప్రథమ చికిత్సగా గాయాన్ని కడిగి, పసుపు రాయడం, గాయం తీవ్రతను బట్టి కట్టు కట్టడం చేయాలి. అలాగే సైకిల్కు ఎప్పుడైనా, ఏదైనా పోయినా మనం బాగు చేసుకునేలా ఉండాలి. ఆ నేర్పు నీకిప్పుడు వచ్చింది. అందుకే ఇప్పుడు నీకు చిన్న సైకిల్ కొనిచ్చాను' అని అసలు విషయం చెప్పారు చింటూ వాళ్ళ నాన్న.

# ఉత్తమ పొదుపు

**రామాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో రాము ఐదో తరగతి చదువుతున్నాడు. ఆ రోజు ప్రధానోపాధ్యాయులు ప్రార్థనా సమావేశంలో "చూడండి పిల్లలూ! మన దేశ రక్షణ కోసం కాశ్మీర్ సరిహద్దుల్లో, చలిని లెక్క చేయక, సుఖాన్ని వదిలేసి, అయిన వాళ్లందరికీ దూరంగా ఉంటూ మన దేశాన్ని కాపలా కాస్తున్న మన సైనికులను ముష్కరులు నిర్దాక్షిణ్యంగా, నిష్కారణంగా హతమార్చారు. వారి ఆత్మ శాంతి కోసం మనం ఒక్క నిముషం మౌనం పాటిద్దాం." అని మౌన ప్రార్థన అందరి చేతా చేయించారు.**



"పిల్లలూ! మీరు ఒక పది రోజుల పాటు మీ సొంత ఖర్చులు మానుకుని పొదుపు చేసి ఎంత మొత్తాన్నైతే దాచగలరో దాన్ని మన కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సహాయార్థం పంపుదాం. ఈ రోజు నుంచీ మీరంతా పొదుపు పాటించి ఆ సొమ్ము ఎంతైనా సరే పది రోజులయ్యాక నాకు అందజేస్తే వారి పేర్లు రాసుకుని మీరిచ్చిన సొమ్మును నేను వారి సహాయ నిధికి పంపుతాను. మీకు పొదుపు గూర్చి, మన కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు సాయం చేయడం అనే సూత్రాన్ని నేర్పించాలనే ఇలా చేయిస్తున్నాను. అంతే కానీ మనం ఇచ్చే పాతికో పరకో వారికి పెద్దగా ఏమీ ఉపయోగ పడదు. అయినా మన వంతు సాయం అందించడం మన ధర్మం." అని చెప్పారు.

రాము ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. వాని అమ్మానాన్న గార్లు కూలి చేసి బతుకుతూ రామూను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. రాము ఆలోచించసాగాడు. 'ఎలా పొదుపు చేయాలి? ఏ ఖర్చు మానుకోవాలి' అని తీవ్రంగా ఆలోచించాక మనస్సులో రామూకు ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

ఆ రోజు అమ్మ పాఠశాలకు వచ్చే ముందు తనకు రోజులాగే ఇచ్చిన రెండు రూపాయలు నిక్కరు జేబులో తగిలాయి. రామూ ఉదయం, మధ్యాహ్నం చెరో పూటా ఇంటర్ బెల్లో ఆ రూపాయితో ఏదైనా కొనుక్కు తింటాడు. రామూ ఆ రోజు చిరుతిండి ఏమీ కొనుక్కోక ఆ సొమ్మును పుస్తకాల సంచీకి అమ్మ కుట్టిన రహస్య జేబులో దాచాడు. అంతా ఇంటర్బెల్లో ఏవేవో కొనుక్కు తింటున్నా రాము మాత్రం అటుకేసి వెళ్లలేదు. అంతా రామూకేసి చూస్తూ నవ్వుకున్నారు. "తిండికే లేని వాడు మిఠాయిలేం తింటాడురా పాపం" అని హేళన కూడా చేశారు.

అలా పది రోజులూ అయ్యాయి. ప్రధానోపాధ్యాయులు ప్రార్థన అయ్యాక ఒక కాయితం మీద పేర్లు రాసుకుంటూ పిల్లలు ఇచ్చిన సొమ్ము రాసుకోసాగారు.

అంతా వంద, వందా యాభై, అలా ఇచ్చి పేర్లు రాయించుకుంటున్నారు. చివరగా రామూ వచ్చాడు. తన దోసిటిలోని ఒక రూపాయి బిళ్లలు 20 ప్రధానోపాధ్యాయుని బల్లపై పోశాడు. ఆయన రామూ వేపు చూసి వాటిని లెక్కించి "రామూ! ఇరవై రూపాయలు. ఔనా! అంతేనా?" అని అడిగారు.

"ఔను మాస్టారూ!" అన్నాడు రామూ. తరగతిలో అంతా ఫక్కున నవ్వారు.

ప్రధానోపాధ్యాయులు "హుష్" అని వారిని హెచ్చరించి, "రామూ ఈ 20 రూపాయలనెలా దాచావు?" అని అడిగారు.

"మాస్టారూ! మా అమ్మ రోజూ నాకు రెండు రూపాయలు ఔట్బెల్లో పిప్పరమెంట్లు కొనుక్కోడానికి ఇస్తుంది. ఈ పది రోజులూ నేను ఏమీ కొనకుండా దాచిన 20 రూపాయలు ఇవి." అని చేతులు కట్టుకుని చెప్పాడు.

ప్రధానోపాధ్యాయులు "పిల్లలూ! మీరంతా ఎలా ఇంతింత సొమ్ము నాకు ఇచ్చారు?" అని అడిగారు.

దానికి పిల్లలూ చాలా గర్వంగా "మా నాన్నగారిని అడిగాము, అమ్మను అడిగాము, మా తాత ఇచ్చారు. అవ్వ ఇచ్చింది" అంటూ చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు "బాగుంది. ఐతే రామూ స్వయంగా తాను తినే పిప్పరమెంట్లు కొనుక్కోడం ఆపేసి పొదుపు చేసి, ఎవ్వరినీ అడక్కుండా దాచిన 20 రూపాయలు నిజమైన దానం సొమ్ము. మీరంతా ఇచ్చినది ఎక్కువ సొమ్మైనా అది అరువులా అడిగి తెచ్చినదే కానీ మీరు పొదుపు చేసినది కాదు. రామూ ఇచ్చినదే నిజమైన దానం. అదే ఉత్తమ లక్షణం. 'గంగిగోవుపాలు గరిటెడైనను చాలు' అన్నట్లు స్వయంగా పొదుపు చేసి ఇవ్వడంలోని ఆనందం ఇతరులను అడిగి ఇవ్వడంలో లేదని తెలుసుకోండి." అంటూ రామూ భుజం తట్టి అభినందించి చప్పట్లు చరిచారు. అంతా తలలు వంచుకున్నారు.

సత్యమేవ జయతే

# వీనాధరి అనే ఒక యువతి కథ

**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, చేపట్టిన కార్యం సాధించి తీరాలన్న పట్టుదలతో, అర్ధరాత్రి వేల ఈ స్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు నిన్ను గురించి ఒక శంక కలుగుతున్నది. అదేమంటే - అసలు నువ్వు సాధించదలచిన కార్యం ఏమిటి? అది నీ శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేదా? లేక నలుగురిలో నిన్ను అవమానమూ, అపహాస్యాలపాలు చేసేదా? ఎందుకంటే, ఎవరూ తమ స్థాయికి మించిన పనులకు పూసుకోరాదని అనుభవజ్ఞులు చెబుతుంటారు. వారి మాటల్లోని వాస్తవాన్ని నిరూపించేందుకు ఉదాహరణగా, వీనాధరి అనే ఒక యువతి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పా సాగాడు.**



చంద్రశిలా రాజ్యలో రాజయ్యా అనే పేదరైతు ఉండేవాడు. అతడి భార్య కామాక్షి. వాళ్లకు చాలా కాలం గడిచేక, ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ శిశువును చూసి అందరూ అద్భుతం చెందారు. ఆ శిశువు కనుముక్కు తీరుతోపాటు శరీరం మేలిని బంగారంతో తులతూగేలా వుంది. అటువంటి అందాలరాశి తన కుమార్తె అయినందుకు రాజయ్య సంతోషించి, ఆమెకు వీణాధరి అని పేరు పెట్టుకున్నాడు.

లా నెలలు, సంవత్సరాలూ గడిచి పోతూ, వీణాధరి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమె సౌందర్యం మరింత వికసించ సాగింది. అమ్మలక్కలు ఆమెతో, "నీ అద్భుత సౌందర్యం చూసి, ఏ రాజకుమారుదో నిన్ను వివాహమాడుతాడు!" అని హాస్యమాడుతూ వుండేవారు.

ఈ విధంగా వీణాధరి మనస్సులో తన వంటి అందగత్తెకు సరిజోడు ఏ రాజకుమారుదో తప్ప సామాన్యుడు కాదనే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది.

రాజయ్య మిత్రుడు చంద్రయ్యకు సివుడనే కొడుకున్నాడు. వీణాధరి పుట్టినప్పతినించి చద్రయ్య, రాజయ్యతో, "నీ కూతుర్ని నా కోడలుగా చేసుకుంటాను!" అంటూ ఉండేవాడు.

వీణాధరి, శివుడు యుక్తివయస్కులయ్యారు. ఒకనాడు, వీనాధరితో, "వీణా! నా మనసులోని మాట చెబుతున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నువ్వు ఒప్పుకుంటే మన పల్లి జరిగేలా చేస్తాను," అన్నాడు. అందుకు వెంటనే వీణాధరి, " నిన్ను పెల్లాడాలన్న కోరిక నాకేమాత్రం లేదు." అన్నది.

ఆ మాటకు శివుడు నొచ్చుకుని, "ఇందులో బలవంతం ఏమి లేదు. నేను మాత్రం నిన్ను తప్ప ఎవ్వరిని పెళ్ళాడను." అన్నాడు.

ఆ జవాబుకు వీణాధరి మౌనంగా ఊరుకున్నది. తనవంటి సామాన్యురాలు రాకుమారుడిని వివాహమాడి రాణివాసం చేయడానికి అసాధారణమైన సౌందర్యమే కాక, మంచి వేషభాషలు, నడవడిక కూడా అవసరం అని, ఆమె ఆలోచించింది.

ఇందుకుగాను, కొంత కాలం మహారాణికి పరిచారికగా వుంది, అనుభవం గడించడం అవసరం అనుకుంది.

వీణాధరి స్నేహితురాలిన పద్మదీపిక అనే యువతి, మహారాణి చంద్రావతి వద్ద పరిచారికగా పనిచేస్తున్నది. ఆమె ద్వారా, వీణాధరి మాహారాణి వద్ద పరిచారికగా ఆశ్రయం సంపాదించింది.

2ఒక సారి మహారాణి వద్దకు ఒక చిత్రకారుడు వచ్చి, "మహారాణి! నేనొక చిర్తపటం తయారుచేసి, తమకు కానుకగా తెచ్చాను" అన్నాడు వీణాధరి ఆ చిత్రపటాన్ని అందుకుని, మహారాణికి ఇచ్చింది.

ఆ చిత్రపటంలో అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతంగా చిత్రిన్చాబడ్డాడు. ఆ చిత్రంలోని రంగులు మేలవిమ్పుకు ముగ్ధురాలైన చంద్రావతి, చిత్రకారుడికి వేయి వరహాలు బహుమతిగా ఇచ్చింది. తర్వాత ఆమె వీనాధరిని దగ్గరికి పిలిచి, "ఎలా వుంది చిత్రపటం?" అని అడిగింది.

అందుకు వీణాధరి, "రోజు చూసే సూర్యుడే గదా! అందులో విసేశామేమున్నది. ఏమైనా, దీనికి వేయి వరహాల బహుమతి చాలా ఎక్కువనుకుంటాను." అని జవాబిచ్చింది.

ఆ మాటకు మహారాణి నవ్వి, "వీణా, భగవంతుడు నీకు అందమైన రూపం ఇచ్చాదేగాని, కళాహృదయం ఇవ్వలేదు. సరే ఇచ్చే బహుమానం మా స్థాయికి తగినట్లున్దాలన్న సంగతి నువ్వేరగావా?" అన్నది.

ఒక రోజు మహారాణి, మహారాజూ తమ మందిరంలో కూర్చుని వుండగా, వీణాధరి వింజామర వీస్తున్నది. అప్పుడు ఒక గూఢచారి అక్కడికి వచ్చి, "మహారాజా! వైదేహిరాజు మన రాజ్యంపై దాడి చేయడానికి సైన్యాన్ని సమాయుత్త పరిచాడు. అది ఏ క్షణాన అయినా జరగవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

యుద్ధవార్త వినగానే వీణాధరి భయంతో పంపిస్తూ, వింజామార వీచడం మరిచిపోయింది. మహారాణి మాత్రం నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది. మహారాజు, ఆమెతో, "శక్తిసింహుడు దాడి చేయవచ్చు గాని, అది అకస్మాత్తుగా మాత్రం కాదు. అతడు దాటవలసిన స్వర్ణముఖి నడీ తీరాన మన సైన్యం తగు జాగ్రత్తలోనే వుంది!" అని వీణాధరి కేసి తల తిప్పి చూసి, "అంతః పురంలోని వాళ్ళే యుద్ధవార్త విని ఇంతగా భయపడిపోతే, ఇక సామాన్యులు మాటేమిటి? ధైర్యంగా వుండడం నేర్చుకో." అన్నాడు.

ఒక నాడు రాణి చంద్రావతి వనవిహారానికి బయలుదేరింది. ఆమెతో పాటు పరిచారికలందరూ బయలుదేరారు. అయితే, వీణాధరి మాత్రం శిరోవేదన నెపం పెట్టి తప్పించుకున్నది. అందుకు కారణం – మహారాణి లేనప్పుడు, ఆమె నగలు అలంకరించుకుని, అద్దంలో చూసుకోవాలన్న కోరిక, వీనాదరికి చాలా కాలంగా వున్నది.



మహారాణి వనవిహారానికి వెళ్ళగానే వీణాధరి, ఆమె పట్టువస్త్రాలు, నగలు ధరించి, అద్దం ముంది నిలబడింది.

అంతలో ఒక యువకుడు, అక్కడికి వచ్చాడు. అతడు వీణాధరి సౌందర్యానికి అబ్బురపాటు చెంది, "సుందరీ! ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు.

సాధారణమైన దుస్తులు ధరించివున్న, ఆ యువకుణ్ణి చూసి వీణాధరి, అతణ్ణి ఆటపట్టిన్చాలనుకుని, "నేను శక్తిపురి రాజ్య యువరాణిని. ఈ రాజ్యం మహారాణి ఆహ్వానం పంపగా విందుకు వచ్చాను" అన్నది హుందాగా. అందుకు యువకుడు, "నేను రాజ్యం యువరాజు విజయదీపుడిని. విద్యాభ్యాసం ముగించుకుని, ఇప్పుడే గురుకులం నుంచి వస్తున్నాను. నీ సౌందర్యం నన్ను దిగ్భ్రాంతుదిని చేసింది. నీకు సమ్మతమైతే, పెద్దల అంగీకారంతో మన వివాహము జరిగేలా చూస్తాను," అన్నాడు.

# మిత్ర లాభం

ఒకరోజు కాకి, ఎలుక, తాబేలు ఆడుకుంటూ ఉండగా.. అక్కడికి ఓ లేడి పరుగున వచ్చింది. దాన్ని చూసి ఎలుక కలుగులోకి, తాబేలు చెరువులోకి, కాకి చెట్టుపైకి వెళ్ళిపోయాయి. ప్రమాదం లేదని నిర్ధారించుకున్నాక తిరిగి వచ్చాయి. 'నువ్వు ఎవరివి? ఇక్కడికి ఎందుకొచ్చావు?' అంటూ ఆ లేడిని అడిగింది మంథరుడు అనే పేరు కలిగిన ఆ తాబేలు. 'నా పేరు చిత్రాంగుడు. నన్నొక వేటగాడు తరిమితే ఇలా వచ్చాను.' అని చెప్పి, తననూ బృందంలో చేర్చుకోమని అడిగింది. లేడి సాధు స్వభావి కాబట్టి దాని స్నేహం ఒప్పుకో



తగ్గదేనంటూ.. 'మాలో ఒకడిగా ఇక్కడే ఉండవచ్చు' అని అంగీకరించింది తాబేలు.

అప్పటి నుంచీ ఆ నలుగురూ స్నేహితులుగా ఉండసాగారు. ఓనాడు బయటికి వెళ్ళిన చిత్రాంగుడు తిరిగి రాలేదు. మంథరుడు ఆందోళన పడసాగాడు. కాకి చిత్రాంగుడి జాడ కోసం వెతుకుతూ వెళ్ళింది. దానికి ఓ చోట వేటగాడి వలలో చిక్కుకున్న లేడి కనిపించింది. ఆ లేడి కాకితో 'ఈ వేటగాడు రాకముందే నేను బయట పడాలి. నువ్వు త్వరగా వెళ్ళి ఎలుకను తీసుకురా. తను ఈ వలను కొరికి నన్ను విడిపించగలదు' అంది. కాకి వెంటనే ఎగిరివెళ్ళి మిగతా మిత్రులతో ఈ సంగతి చెప్పింది. ఎలుకను తీసుకొని వచ్చింది. ఆ ఎలుక చకచకా ఆ వలని ముక్కలుగా కొరికేసింది. చిత్రాంగుడు వల నుండి బయటపడ్డాడు. ముగ్గురూ కలిసి తామున్న చోటికి బయల్దేరి వస్తుండగా, ఎలుక ఆ లేడిని 'నువ్వెంతో తెలివైన వాడివి. ఆపదలో ఎలా చిక్కుకున్నావు?' అని అడిగింది. 'తెలివైనవాడైనా తెలివి తక్కువ వాడైనా ఎప్పుడు ఏ కర్మ అనుభవించాలో అది అనుభవించక తప్పదు. కానీ సమయానికి మీరు వచ్చి రక్షించారు. మీలాంటి స్నేహితులు ఉండటం నా అదృష్టం' అని చెప్పింది లేడి.

# తెలివి గల కుందేలు, సింహం కథ

ఒక అడవిలో బలమైన సింహం మృగరాజు ఉండేది. దాని ఇష్టం వొచ్చినట్టు వేటాడుతూ జంతువుల్ని తినసాగింది. ఆకలి తో సంబంధం లేకుండా వినోదానికి కూడా వేటాడి, జంతువుల్ని పెద్ద ఎత్తున తినేస్తోంది. జంతువులు ఇది భరించలేక వాటిలో అవే బాగా చర్చించుకుని, అవన్నీ కలిసి కట్టుగా వొచ్చి సింహాన్ని కలిసాయి. "ఏమిటి మూకుమ్మడిగా వొచ్చారు?" గర్జించింది సింహం.

"ఏమీ లేదు మహారాజా ! మీతో ఒక విషయం విన్నవించుకుందామని వచ్చాము. మా సంగతి మీకు తెలిసిందే కదా, మీకు ఎప్పటికైనా ఆహారం కావాల్సిన వాళ్ళం. మీ వేట ప్రతినిత్యం మమ్మల్ని భయభ్రాంతుల్ని చేస్తోంది. అందుకని, మేము ఒక నిర్ణయానికి వొచ్చాము. రోజుకొకరుగా మాలో మే మే మీ ముందుకి వొస్తాము. మీరు వేటాడక్కర్లేదు. ఒక్కరిని తిని తృప్తిపడండి. అనవసరంగా ఎక్కువ జంతువుల్ని చంపకుండా."

ఏమనుకుందో గానీ, సింహం ఈ ఒప్పందానికి సరేనంది. "కానీ ఎప్పుడైనా జంతువుని పంపించక పొతే, నేను మీ అందరిని చంపేస్తాను !" అని బెదిరించింది.

ఒకరోజు కుందేలు వొంతు వొచ్చింది. కుందేలు వలవల ఏడ్చింది. ఎలాగైనా చావు తప్పదు, తెలివిగా ఆలోచించి ఈ ప్రమాదం అందరికీ తప్పిస్తే ఎంత బాగుంటుంది, అని ఆలోచిస్తూ నెమ్మదిగా నడక మొదలెట్టింది. అనుకోకుండా కుందేలు ఒక బావి లోకి తొంగి చూసింది. దాని ప్రతిబింబం నీటిలో కనిపించింది. దాన్ని చూస్తుండగా ఒక మంచి ఉపాయం తట్టింది. కావాలని అక్కడా ఇక్కడా కూర్చుంటూ, ఆలస్యంగా సింహం గుహని చేరింది. అప్పటికే ఆకలితో నక నక లాడుతున్న సింహం కోపంగా, "నువ్వా? నా ఆకలికి నువ్వేమి సరిపోతావ్? పైగా ఇంత ఆలశ్యమా?" అంటూ గర్జించింది. "రాజా! నాతప్పేమీ లేదు ఇందులో. మీ ఆహారంగా నాలుగు కుందేలని పంపించారు మా వాళ్ళు కానీ దారిలో మరో సింహం ఎదురుపడి ,నేనే ఈ అడవికి మృగరాజుని . మరొకళ్ళు ఉండడానికి వీలు లేదని గట్టిగా అదిలించింది. ఎలాగో నేను తప్పించుకుని , మీ దగ్గరికి వొచ్చాను." అసలే ఆకలితో మండిపోతున్న సింహం గర్జిస్తూ, "ఈ వనంలో నాకు పోటీయా? ఎవరది? ముందు వాడ్ని చంపి గానీ శాంతించను పదా! వాడు ఎక్కడ దాక్కున్నాడో చూపించు, వాడిని నాశనం చేస్తా," అంటూ బయల్దేరింది. "చిత్తం మహా రాజా! ఆ సింహం ఒక కోట లో ఉంది. దయచేయండి నా తో. ఈ రోజు వాడికి మీ చేతిలో చావు తప్పదు ," అన్నట్టు ముందు వేగంగా నడుస్తూ, ఒక బావి దగ్గిర ఆగి, అందులోకి చూడమని సైగ చేసింది.

అది గట్టిగా గర్జిస్తూ నీటిలో తన నీడని చూసి, తన శత్రువే అనుకుని, ఒక్క దూకులో బావి లో పడి, మునిగి చచ్చిపోయింది. ఆ రోజునించీ సింహం బెడద అందరికీ తప్పినందుకు కుందేలు ని ఎంతో అభినందించాయి జంతువులన్నీ.

**నీతి: ఈ తెలివితో అపాయాన్ని తప్పించుకోవచ్చు .**

